News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :139 | ఖమ్మం | ఆదివారం, జూలై 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మహిళపై దాడి చేసి విధ్వంసం సృష్టించిన పాస్టర్

- సిసి కెమెరాలు పగులగొట్టి తల్లి కొడుకులను చితకబాదిన దైన్యం
- కేసులు వాపసు తీసుకోకపోతే చంపుతామని బెదిరింపులు
- ఇంట్లో ఎవరూ లేని సమయంలో 50 మంది అనుచరులతో దౌర్జన్యం
- మహిళ చేతులు వెనక్కి విరిచి కట్టి డబ్బు బంగారం లూటీ
- సిసి కెమెరాల్లో రికార్డయిన మడి వెంకటేశ్వర్లు నిజ స్వరూపం



**భద్రాద్రి కొత్తగూడెం (సికే న్యూస్) జులై 06:** రాజాపురం భూ వివాదంలో బాధితులైన ఊకె రాజేంద్ర ప్రసాద్ కుటుంబానికి వేధింపులు తీవ్రమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పాస్టర్ మడి వెంకటేశ్వర్లు అతని భార్య బుల్లెమ్మ కొడుకు మడి వినోద్ నమ్మిన బంటు సోయం సునీల్ లు కలిసి వేరే వేరే గ్రామాలకు చెందిన సుమారు 50 మందితో ఊకె రాజేంద్ర ప్రసాద్ ఇంట్లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. ఆ సమయంలో ఊకె రాజేంద్ర ప్రసాద్ భార్య ఊకె లక్ష్మి కొడుకు పాలు మాత్రమే ఇంట్లో ఉన్నారు. మంది మార్బలంతో అక్రమంగా ప్రవేశించడమే కాకుండా తల్లి కొడుకులను విచక్షణ రహితంగా కొట్టారని బాధితులు విలపిస్తున్నారు. ఊకె లక్ష్మిని చేతులు వెనక్కి విరిచి కట్టి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసు లాక్కున్నారని ఇంట్లోకి ప్రవేశించి పన్నెండు లక్షల రూపాయల డబ్బులు తన కూతురి బంగారు గొలుసు ఉంగరాలు లూటీ చేసి అడ్డు వచ్చిన తన కొడుకుని కిందపడేసి కాళ్ళతో ఇష్టం వచ్చినట్లు తొక్కుతూ కొట్టారని బాదితులు చెప్పారు.

వివరాలు 2లో..



# ఓఆర్ఆర్‌తో 'అభివృద్ధి పరుగులు'


- రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే ప్రాజెక్టు
- ఎక్స్‌ప్రెస్‌వేగా నిర్మించేలా ప్రణాళికలు
- అమరావతి మెగాసిటీగా మారేందుకు చోదకశక్తి

**సీకే న్యూస్ హైదరాబాద్ ::** అమరావతితో పాటు, రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించే, ఆర్థిక కార్యకలాపాలకు జీవనాడిగా నిలిచే అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఖర్చుతో చేపట్టేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పించడం... రాష్ట్ర అభివృద్ధి ముఖచిత్రాన్ని మేలిమలుపు తిప్పే పరిణామం. ఈ ప్రాజెక్టు సాకారమైతే అమరావతి నుంచి ఓఆర్ఆర్ వరకు భూములు బంగారమవుతాయి. విస్తృత ఆర్థిక కార్యకలాపాలకు ఈ ప్రాంతం కేంద్రమవుతుంది. ఓఆర్ఆర్‌కు వెలుపలా కొన్ని కిలోమీటర్ల మేర ఈ ప్రభావం ఉంటుంది. రాజధాని అభివృద్ధి ప్రణాళికల్ని అప్పట్లో తెదేపా ప్రభుత్వం 217 చ.కి.మీ.ల పరిధిలోని అమరావతికే పరిమితం చేయలేదు. అమరావతిని, పక్కనే ఉన్న విజయవాడ, గుంటూరు నగరాల్ని, మంగళగిరి, తాడేపల్లి వంటి పట్టణాల్ని కలిపి ఒక మహానగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందాయి. ఈ మొత్తం ప్రాంతాన్ని ఒక 'గ్రోత్ సెంటర్'గా, అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దేందుకు, ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు వ్యూహాలు సిద్ధమయ్యాయి.

వివరాలు 2లో..

## కాళేశ్వరం పంపుహౌస్‌లపైనా విచారణ

- అవి వరద నీటిలో మునగడానికి కారణాలపై దర్యాప్తు జరపాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిర్ణయం
- రేపు విచారణకు రావాలంటూ ఇంజినీర్లు, గుత్తేదారులకు పిలుపు




**సీకే న్యూస్ హైదరాబాద్ :** కాళేశ్వరం ఎత్తిపోతలపై న్యాయ విచారణ కమిషన్ పరిధి మరింత విస్తరించనుంది. ఇప్పటికే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి సాంకేతిక అంశాలపై విచారణ చేపట్టిన కమిషన్.. ఈ పథకంలో

వివరాలు 2లో..

## ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు టెట్...

తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం




- ప్రతి సంవత్సరం జూన్‌లో ఓసారి, డిసెంబర్‌లో మరోసారి నిర్వహించాలని నిర్ణయం
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ విద్యాశాఖ
- టెట్ మార్కులతో డీఎస్సీలో వెయిటేజీ

వివరాలు 2లో..



# విభజన సమస్యల పరిష్కారానికి మూడంచెల విధానం

ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు, మంత్రులతో రెండు కమిటీల ఏర్పాటు

- తొలుత వాటి పరిధిలో చర్చలు
- పరిష్కారం కానివి సీఎంల వద్దకు
- నిర్ణీత వ్యవధిలో సమస్యల పరిష్కారం
- డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడి కృషి
- సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు భేటీలో నిర్ణయం
- రెండు గంటలపాటు చర్చలు

వివరాలు 2లో..

**సీకే న్యూస్ హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాలను నిర్ణీత వ్యవధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇద్దరు సీఎంలు అభిప్రాయపడ్డారు. పెండింగ్ సమస్యలను మూడంచెల విధానంలో పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముగ్గురేసి అధికారులతో ఒక కమిటీ, రెండు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా పరిష్కారమవని వాటిపై ఇద్దరు సీఎంల సమక్షంలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులను అధికారికంగా ఇచ్చిపుచ్చుకున్నారు.

# రేపటి నుంచి ఉచిత ఇసుక

- తొలుత నిల్వకేంద్రాల్లో ఉన్నది అందజేత
- ప్రభుత్వానికి ఆదాయం లేకుండా.. తవ్వకాల ఖర్చు, సీనరేజ్ మాత్రమే వసూలు
- అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా నిఘా
- వాగులు, వంకల్లో ఎడ్ల బండిలో తవ్వితెచ్చుకునేందుకు అవకాశం



**సీకే న్యూస్ హైదరాబాద్ :** రాష్ట్రంలో సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రానుంది. దీనిపై సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం

వివరాలు 2లో..

## కమిటీల ద్వారా పరిష్కారం

తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి సత్యప్రసాద్




**సీకే న్యూస్ హైదరాబాద్ :** విభజన చట్టంలోని పెండింగు సమస్యలకు కమిటీల ద్వారా పరిష్కారమార్గాలను అన్వేషిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు తెలిపారు. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల

వివరాలు 2లో..

# విభజన సమస్యల పరిష్కారానికి మూడంచెల విధానం

- మొదటి పేజి తరువాయి

**సుహృద్భావ వాతావరణంలో..**

ఇరు రాష్ట్రాల సీఎంల రాకతో ప్రజాభవన్ సందడిగా మారింది. భేటీ సందర్భంగా ఇద్దరు సీఎంలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తమ మంత్రులు, అధికారులను పరిచయం చేయగా.. చంద్రబాబునాయుడు ఏపీ మంత్రులు, అధికారులను పరిచయం చేశారు. అనంతరం దాదాపు రెండు గంటలపాటు సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది. త్వరలోనే సీఎస్‌లు, ఉన్నతాధికారులతో ఏర్పాటయ్యే కమిటీలు అన్ని అంశాలను చర్చించి పరిష్కారం కనుగొంటుంది. అక్కడ పరిష్కారమవని అంశాలపై మంత్రుల కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. ఈ రెండంచెల్లో అంగీకారం కుదిరిన అంశాలకు ఇద్దరు సీఎంలు ఆమోదముద్ర వేయాలని నిర్ణయించారు. అధికారులు, మంత్రుల కమిటీల్లో తేలని అంశాలను ముఖ్యమంత్రుల వద్ద చర్చించి పరిష్కారం కనుగొనాలని అంగీకారానికి వచ్చారు. అలాగే మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై ఉమ్మడిగా యుద్ధం చేయాలని ఇద్దరు సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమలు, రవాణా శాఖల మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, తెలంగాణ సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు శాంతికుమారి, నీరబ్‌కుమార్ ప్రసాద్, ఇరు రాష్ట్రాల అధికారులు రామకృష్ణారావు, రఘునందన్‌రావు, కృష్ణభాస్కర్, కార్తికేయ మిశ్ర, జానకి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబుకు సాదర స్వాగతం**

నిర్ణయించిన సమయానికి ముందే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌కు చేరుకున్నారు. ఆయన సాయంత్రం 5.47 గంటలకు రాగా, తర్వాత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చారు. ఆరు గంటలకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఆయనకు రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. భట్టి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సైతం చంద్రబాబుకు పుష్పగుచ్ఛాలు అందించారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశంలో తొలుత చంద్రబాబును శాలువాతో సత్కరించిన రేవంత్... ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచించిన 'నా గొడవ' పుస్తకాన్ని బహూకరించారు. చంద్రబాబు సైతం రేవంత్, భట్టి విక్రమార్కలను శాలువాలతో సత్కరించి, వేంకటేశ్వరస్వామి ప్రతిమలను అందజేశారు.

**అంశాలవారీగా చొరవ తీసుకున్న సీఎంలు**

పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు... అధికారుల సూచనలను తీసుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు సీఎంలు అంశాలవారీగా చొరవ తీసుకుని, న్యాయపరమైన చిక్కులపైనా చర్చించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇరురాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై తమ పరిధిలో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. అధికారులు తొలుత... విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల ఆస్తుల విభజన, ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశం, విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు, 15 ఎయిడెడ్ ప్రాజెక్టుల రుణ పంపకాలు, రెండు రాష్ట్రాల స్థానికత కలిగిన ఉద్యోగుల మార్పిడికి సంబంధించిన అంశాలను వివరించారు. ఆయా అంశాలపై ఇద్దరు సీఎంలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అన్నింటిపైనా విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయానికి రావాలని సూచించారు. సీఎస్‌లు, మంత్రుల కమిటీల పరిధిలో పరిష్కారం దొరకని వాటిపై తమ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రెండు నుంచి మూడు వారాల వ్యవధిలో సీఎస్‌ల ఉన్నతస్థాయి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు.

**ఆ ఐదు విలీన పంచాయతీలు మాకే ఇవ్వాలి**

నీటిపారుదల అంశాలపై చర్చ సందర్భంగా తెలంగాణ నుంచి ఏపీలో కలిపిన ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నం, పిచుకలపాడు గ్రామ పంచాయతీలను తమకు తిరిగివ్వాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. దీనిపై ఏపీ అధికారులు స్పందిస్తూ... ఒక రాష్ట్రంలోని గ్రామాలను వేరే రాష్ట్రంలో కలపాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉమ్మడిగా ప్రయత్నించాలని, ఎగువ రాష్ట్రాలతో నీటి వాటాలపై కలిసి పోరాడేలా ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు.

**భవనాలు కావాలి: ఏపీ**
**స్థలమే ఇస్తాం: తెలంగాణ**

చర్చ సందర్భంగా హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు కావాలని ఏపీ అధికారులు కోరారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి నిరాకరించినట్లు తెలిసింది. తెలంగాణ అవసరాల దృష్ట్యా హైదరాబాద్‌లో స్థిరాస్తులు ఇచ్చే పరిస్థితి లేదని, ఏపీ ప్రభుత్వం తరఫున దరఖాస్తు చేసుకుంటే స్థలం కేటాయిస్తామని, అందులో దిల్లీలోని ఏపీభవన్ తరహాలో భవనాలు నిర్మించుకోవాలని రేవంత్ సూచించారు.

**ప్రజలకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం సమస్యలు పెండింగులో ఉండడం వల్ల తెలంగాణకు ఇబ్బందులున్నాయి. ఏపీకి కూడా ఇది సమస్యగా ఉంది. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు చర్చల ద్వారా పరిష్కరించుకుందామని లేఖ రాయడం ఆనందం కలిగించింది. దానికి వెంటనే అంగీకారం తెలిపాను. ప్రపంచంలో చర్చలతో పరిష్కారం కానిదేదీ ఉండదు. ఆ దిశగా కలిసి నడుద్దాం. రెండు రాష్ట్రాల ప్రజలకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకుందాం. కృష్ణా నీటి పంపకాలపై కేంద్రంతో మాట్లాడుదాం.

# మహిళపై దాడి చేసి విధ్వంసం సృష్టించిన పాస్టర్

**సిసి కెమెరాలు ధ్వంసం చేస్తూ వీధి రౌడీలా వ్యవహరిస్తున్న పాస్టర్**

జగన్నాథపురం గ్రామ పరిధిలో పెట్రోలు బంకు నిర్మాణం కొరకు పీసా గ్రామ సభ నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. దీనికోసం గ్రామంలో ప్రజలందరూ సమావేశానికి వెళ్లిన సమయంలో

ఉదయం సుమారు పదకొండున్నర గంటల ప్రాంతంలో మడి వెంకటేశ్వర్లు ఎలీషా మరియు అతని కుమారుడు మడి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ మడి బుల్లెమ్మ సోయం సునీల్ వగ్గేలా కృష్ణయ్య వగ్గేల స్వర్ణ కారం ధర్మలు మరియు వారి వెంట దాదాపు 60 మందికి పైగా అనుచరులతో ఊకె రాజేంద్ర ప్రసాద్ కుటుంబం నివాసానికి హఠాత్తుగా కర్రలు మారణాయుధాలతో ప్రవేశించి చంపేస్తాము ఇక్కడి నుంచి ఖాళీ చేయాలని బెదిరిస్తూ మొదట సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. వారి వద్ద ఉన్న కర్రలు గొడ్డళ్లు గుణపాలు రొకలితో దాడి చేస్తూ ఇంటిని భూమిని ఖాళీ చేసి వెళ్లకపోతే చంపేస్తామని బెదిరించారు. అక్రమంగా నిర్బంధించి కత్తులు గొడ్డళ్లు ఇతర మారణ ఆయుధాలు గన్ను చూపిస్తూ కుటుంబాన్ని అందర్నీ చంపేస్తామని బెదిరించారు. ఆ సమయంలో ఏం చేయాలో అర్థం కాని ఊకె లక్ష్మి తన అన్నయ్యకు ఫోన్ ద్వారా సమాచారాన్ని ఇచ్చింది. అతను వెంటనే 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని గమనించిన మడి వెంకటేశ్వర్లు మడి వినోద్ సోయం సునిల్ వగ్గేలా కృష్ణయ్య మడి బుల్లెమ్మ వగ్గేల స్వర్ణ కారం ధర్మలు నన్ను ఒక మహిళ అనే జాలి కూడా లేకుండా విచక్షణా రహితంగా కొడుతూ అడ్డు వచ్చిన కోడుకుని కింద పడవేసి కాళ్ళతో విచక్షణా రహితంగా తొక్కుతూ తీవ్రంగా కొట్టారు. మడి వినోద్ మహిల్ చేతులు వెనక్కి విరిచి పట్టుకోగా మడి వెంకటేశ్వర్లు మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కుని ఇంట్లో ఉన్న 12లక్షల 40 వేల







నగదు

కూతురికి చెందిన రెండు తులాల బంగారు చైన్ మరియు సుమారు తులంన్నర ఉంగరాలు మూడు లూటీ చేసుకుని పోయారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి రెక్కీ కట్టి మరి తల్లి కొడుకులు మాత్రమే ఉన్న సమయంలో మహిళను ఆమె కొడుకు ముందే బట్టలు చింపి కొట్టి చితక బాదారు. రేప్ చేస్తామని మడి వెంకటేశ్వర్లు మడి వినోద్ సోయం సునీల్ లు కాళ్ళు చేతులు పట్టుని లాక్కెళ్ళడానికి తీవ్రంగా ప్రయత్నం చేసినా మహిళ తీవ్రంగా ప్రతిగటించేసరికి మహిళా శరీర భాగాలను చేతులతో పట్టుకొంటూ భయంకరంగా సభ్య సమాజం తల దించుకునేలా ప్రవర్తించారని బాధితురాలు ఊకె లక్ష్మి ఏడుస్తూ జరిగిన దారుణాన్ని వివరించింది.

**బాధితులకు అందని పోలీసుల సహాయం:**

ఈ కేసులో ఇప్పటివరకు బాధితులకు పోలీసుల నుండి ఎలాంటి సహాయం దొరకలేదు. హైకోర్టులో స్టే తెచ్చుకున్నా స్థానిక పోలీసులు బాధితులను వారి ఇంట్లోనుండి ఖాళీ చేయించేందుకు ప్రయత్నం చేయడం విమర్శలకు దారితీసింది. కోర్టు పిటిషనర్ కు ఇచ్చిన స్టే ఆర్డర్ రెస్పాండెంట్స్ కు కూడా వర్తిస్తుందని అడ్డదిడ్డంగా మాట్లాడారు. ఇప్పుడు బాధితులు వారికి అనుకూలంగా ఇచ్చిన కోర్టు తీర్పును చూపించినా కూడా మళ్ళీ ఇలాంటి వాదనలే వినిపిస్తున్నారు. పోలీసులు సైతం ఇలాంటి వాదనతో ఏకీభవించి బాధితులను వేధించడం ఏమిటో అర్థం కాని విషయం. మడి వెంకటేశ్వర్లు తనకు అనుకూలంగా తెచ్చుకున్న మొబైల్ కోర్టు ఆదేశాలను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం పక్కన పెట్టినా ఇంకా దానిపై వితండవాదం చేస్తున్నారు ప్రతివాదులు. ప్రెస్ మీట్ పెట్టి మరి హైకోర్టు ఆదేశాలకు వక్ర భాష్యం చెబుతూ న్యాయమే గెలుస్తుందని నిన్నటి వరకు చెప్పి ఈ రోజు హఠాత్తుగా రౌడీలలాగా బాధితులపై విరుచుకుపడ్డారు పాస్టర్ మడి వెంకటేశ్వర్లు అతని అనుచరులు. బాధితులు డయల్ 100 కి ఫోన్ చేసినా ములకపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం చేయకపోగా ఖాళీ చేయాలంటూ బాధితులనే బెదిరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. స్థానిక ఎస్సై బదిలీ కావడంతో ఏ ఎస్సై ఫిర్యాదు తీసుకోవడానికి తాత్సారం చేస్తున్నారు. దీంతో బాధితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఇంట్లోకి వెళ్లకుండా యాభై మంది వేరే మండలానికి చెందిన వ్యక్తులు కర్రలు పట్టుకుని తిరుగుతున్నారని ప్రాణహాని ఉందని చెప్పినా పోలీసులు కనీసం మానవత్వం లేకుండా రౌడీల్లా వ్యవహరిస్తున్న వారికి వత్తాసు పలకడం బాధితులకు శరాఘాతంలా మారింది.

# రేపటి నుంచి ఉచిత ఇసుక

- మొదటి పేజి తరువాయి

కార్యాచరణను సిద్ధం చేసింది. తొలుత అన్ని జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక డంప్‌ల నుంచి ఇసుకను అందజేస్తుంది. ప్రభుత్వం ఎటువంటి రాబడి తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలుచేసి ప్రజలకు అందజేయనుంది. ఈ మేరకు ఉచిత ఇసుక విధానం ఎలా అమలు చేయాలో పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం.. అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గుత్తేదారులు జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా వైదొలగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇసుక నిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రమంతటా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనులశాఖ అధికారులు లెక్కతేల్చారు. ఇదంతా సోమవారం నుంచి అందజేయనున్నారు. సెప్టెంబరు వరకు మూడు నెలలకు 88 లక్షల టన్నులు అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు.

**ఇసుక అందజేసేదిలా..**

సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉందో కలెక్టర్లు ప్రకటించనున్నారు.

వాటిని ఎవరి పర్యవేక్షణలో అందజేయాలో ఆయా జిల్లాల్లో కలెక్టర్లు.. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

నదుల్లో ఇసుక అక్రమ తవ్వకాలు చేయకుండా, నిల్వ కేంద్రాల నుంచి తీసుకున్నది అక్రమంగా విక్రయాలు జరపకుండా ప్రత్యేక కార్యదళం (ఎస్ఈబీ), విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా నిఘా ఉంచనున్నారు.

నిల్వ కేంద్రం నుంచి తరలించే ఇసుకకు వేబిల్లులు జారీచేస్తారు. సెక్యూరిటీ స్టేషనరీ పత్రాలతో కూడిన వేబిల్లులను గనులశాఖ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాలకు పంపిస్తున్నారు.

**ఈ సొమ్ము మాత్రమే చెల్లించాలి**

సీనరేజ్ కింద టన్నుకు రూ.88 తీసుకుంటారు. ఇప్పటివరకు గుత్తేదారులుగా ఉన్న జీసీకేసీ, ప్రతిమ సంస్థలు ఇసుక తవ్వినందుకు అయిన ఖర్చు కింద టన్నుకు రూ.30 చొప్పున వసూలుచేస్తారు. బోట్స్‌మెన్ సొసైటీల ద్వారా తవ్వించిన ఇసుక అయితే (ఉభయగోదావరి, గుంటూరు జిల్లాల్లో మాత్రమే) టన్నుకు రూ.225 చొప్పున తీసుకుంటారు. రీచ్ నుంచి దూరంగా ఉన్న నిల్వ కేంద్రానికి ఇసుక తరలించి ఉంటే.. రవాణాఖర్చు కింద టన్నుకు, కి.మీ.కు రూ.4.90 చొప్పున లెక్కిస్తారు. నిర్వహణ ఖర్చుకింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18% జీఎస్టీ వేస్తారు. ఇలా అన్నీ కలిపి.. ఆయా స్టాక్ పాయింట్లలో టన్ను ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ధారణ చేస్తారు.

## కాళేశ్వరం పంపుహౌస్‌లపైనా విచారణ

- మొదటి పేజి తరువాయి

భాగంగా నిర్మించిన లక్ష్మి, సరస్వతి, పార్వతి పంపుహౌస్‌లు వరద నీటిలో మునగడానికి కారణాలపై దర్యాప్తు జరపాలని నిర్ణయించింది. ఇందుకోసం ఈఎన్సీ (జనరల్), ఈఎన్సీ (ఓ అండ్ ఎం), రామగుండం సీఈ, కమిషనర్ ఆఫ్ డిజైన్స్ సీఈ, క్వాలిటీ కంట్రోల్ సీఈతోపాటు పంపుహౌస్‌ల ఎస్ఈలు, ఈఈలు సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించిన ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ- గజ్వేల్) హరీరాం విచారణకు హాజరుకావాలని కమిషన్ కోరింది. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (ఈఎన్సీ- జనరల్ కార్యాలయం) పి.పద్మావతిని కూడా హాజరవ్వాలని సూచించింది. పంపుహౌస్‌లు నిర్మించిన గుత్తేదారులు సోమవారం హాజరయ్యేలా సమాచారం అందించాలని ప్రొసీడింగ్స్ జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కింద అవసరమైన నీటి పరిమాణం ఎంత, ఆ మేరకు పంపుహౌసుల నుంచి నీటిని ఎత్తిపోయడం, నీటి లభ్యత, బ్యారేజీల డిజైన్లు, ప్లానింగ్, నిర్వహణ తదితర అంశాలపై కమిషన్ విచారించనున్నట్లు తెలిసింది. శనివారం నుంచి మలిదశ విచారణ ప్రారంభించిన కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్‌తో.. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా శనివారం భేటీ అయ్యారు.

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని దస్త్రాలను రెండు వారాల్లోగా సమర్పించాలని కమిషన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ (ఎన్డీఎస్ఏ) నిర్వహించిన విచారణకు సంబంధించి తుది నివేదికలు ఇవ్వాలని కోరింది. గత నెలలోనే నివేదికలు కోరినా.. ఇప్పటివరకు అందకపోవడంపై ఎన్డీఎస్ఏ ఛైర్మన్‌తో కమిషన్ మాట్లాడినట్లు సమాచారం. కమిషన్ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీని, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లను నివేదికలు కోరింది. మూడు బ్యారేజీలపై అధ్యయనం చేస్తున్న పుణెలోని సీడబ్ల్యూపీఆర్ఎస్ సంస్థకు కమిషన్.. ప్రతినిధిని పంపింది. నివేదిక సమర్పించాలని సూచించింది.

అఫిడవిట్ల నిశిత పరిశీలన

కమిషన్ విచారణకు హాజరైనవారు సమర్పించిన అఫిడవిట్లను కమిషన్ కార్యాలయ సిబ్బంది నిశితంగా పరిశీలిస్తున్నారు. అఫిడవిట్లలో పొందుపర్చిన సమాచారంలోని ముఖ్యాంశాలను గుర్తిస్తున్నారు. తదుపరి విచారణ అవసరమైతే నోటీసులు జారీచేయనున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారు?

పార్టీ ఫిరాయింపులను చేపట్టవద్దని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిందని... అలాంటప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తమ పార్టీలో చేరిన కె.కేశవరావుతో కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయించిందని గుర్తు చేశారు. మరి బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారంపై ప్రజలు ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రూప్-1 నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కి పెద్దగా తేడా లేదని విమర్శించారు.

## ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు టెట్...

ఏడాదికి రెండుసార్లు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ శనివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఓసారి, డిసెంబర్ నెలలో మరోసారి టెట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక అభ్యర్థి ఎన్నిసార్లు అయినా టెట్ పరీక్ష రాయవచ్చునని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికే డీఎస్సీ రాయడానికి అవకాశం కల్పించనున్నారు. టెట్ మార్కులను డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వనున్నారు. గతంలో, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) ప్రతి సంవత్సరం రెండుసార్లు టెట్ నిర్వహించాలని రాష్ట్రాలను ఆదేశించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం టెట్ గడువును జీవితకాలానికి పెంచింది. దీంతో ఒక్కసారి క్వాలిఫై అయితే, మరోసారి రాయాల్సిన అవసరం లేదు. టెట్ మార్కులకు డీఎస్సీలో వెయిటేజీ ఉండటంతో కేవలం ఇప్పటికే టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ స్కోర్ పెంచుకునేందుకు మాత్రం రాసుకోవచ్చు.

## కమిటీల ద్వారా పరిష్కారం

- మొదటి పేజి తరువాయి

సమావేశం ముగిసిన అనంతరం భేటీ వివరాలను వారిద్దరు ఇతర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దుర్గేశ్, బీసీ జనార్దన్‌రెడ్డిలతో కలిసి వెల్లడించారు. "గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో లోతుగా చర్చించాం. సమస్యలన్నింటికీ మొదటి సమావేశంలోనే పరిష్కారం దొరుకుతుందని మేం భావించలేదు. వాటిని కొలిక్కి తెచ్చేందుకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అందుకే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూలంకషంగా చర్చించిన అనంతరం ఒక నిర్ణయానికి వచ్చాం. సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో పరిష్కారం చూపాలని నిర్ణయించాం. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని రెండు వారాల్లో వేయాలని నిర్ణయించాం. వీరిస్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీ వేయాలని తీర్మానించాం. మంత్రుల స్థాయిలో పరిష్కారం కనుగొన్న సమస్యలకు ముఖ్యమంత్రులు ఆమోదం తెలుపుతారు. మంత్రుల స్థాయిలో తేలని వాటికి ఇద్దరు ముఖ్యమంత్రులు పరిష్కారమార్గాలు కనుగొంటారు. డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడిగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం. వీటితోపాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై కలిసి పని చేయాలని నిర్ణయించాం. యాంటీ నార్కోటిక్స్ అంశంపై తెలంగాణ ప్రభుత్వం అడిషనల్ డీజీ స్థాయి అధికారితో ప్రతిష్ఠాత్మకంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. సైబర్ నేరాలకు సంబంధించి సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మహమ్మారుల నుంచి ప్రజలను కాపాడుకునేందుకు అడిషనల్ డీజీ స్థాయిలో రెండు రాష్ట్రాల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి, సమన్వయంతో పనిచేస్తాం" అని భట్టి వివరించారు.

## ఓఆర్ఆర్‌తో 'అభివృద్ధి పరుగులు'

- మొదటి పేజి తరువాయి

ఆ బృహత్ కార్యక్రమంలో భాగంగా తలపెట్టిందే ఓఆర్ఆర్.

జనాభా పెరిగి, ట్రాఫిక్ రద్దీ భరించలేని స్థాయికి చేరి, దాన్ని తగ్గించేందుకు, కొత్త ప్రాంతాలకు అభివృద్ధిని విస్తరించేందుకు చాలా నగరాల్లో ఓఆర్ఆర్‌లు నిర్మించారు. అమరావతి ఓఆర్ఆర్ మాత్రం దానికి పూర్తిగా భిన్నం. అమరావతితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలూ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో రాజధానికి, ఓఆర్ఆర్‌కు అప్పట్లోనే చంద్రబాబు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మొత్తం ప్రాంతాన్ని ఒక గ్రోత్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు వ్యూహరచన చేసింది.

**2018 జనవరి నాటి ప్రతిపాదనల ప్రకారం ఓఆర్ఆర్ ముఖ్యాంశాలివీ...**

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సీఆర్డీయే పరిధిలో 189 కి.మీ.ల పొడవున నిర్మాణం.

150 మీటర్ల వెడల్పుతో, రెండు వైపులా సర్వీస్ రోడ్లు కాకుండా, ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్ ఎక్స్‌ప్రెస్‌వేగా నిర్మిస్తారు.

అప్పటి అంచనాల ప్రకారం నిర్మాణ వ్యయం రూ.17,761.49 కోట్లు.

అవసరమైన భూమి 3,404 హెక్టార్లు. భూసేకరణ వ్యయం రూ.4,198 కోట్లు.

అమరావతి ఓఆర్ఆర్‌కు కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల శాఖ(మోర్త్) అంగీకారం తెలిపింది. ఏడోదశ రింగ్‌రోడ్ల అభివృద్ధి కింద మంజూరుచేసింది.

'అవుటర్ రింగ్ రోడ్ ఫర్ న్యూ క్యాపిటల్ సిటీ' అని ఈ ప్రాజెక్టుకు పేరు పెట్టారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా ప్రధాన రహదారులను 13 చోట్ల ఓఆర్ఆర్ క్రాస్ చేస్తుంది.

విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో జాతీయ రహదారి-65పై కంచికచర్ల వద్ద ఓఆర్ఆర్ మొదలై గుంటూరు నగరం వెలుపల ఉన్న పొత్తూరు వద్ద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి-16ను కలుస్తుంది. అక్కడినుంచి కృష్ణా జిల్లా తోట్లవల్లూరు పరిధిలో ఎన్‌హెచ్-65లో... అక్కడినుంచి విజయవాడ-ఏలూరు మార్గంలో పొట్టిపాడు టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారి-16ను కలుస్తుంది.

ఓఆర్ఆర్‌లో భాగంగా రెండుచోట్ల కృష్ణానదిపై ఐకానిక్ వంతెనలు నిర్మించనున్నారు. నదికి ఎగువన గుంటూరు జిల్లాలోని అమరావతి ఆలయానికి సమీపంలోనూ, దిగువన కృష్ణాజిల్లా తోట్లవల్లూరు వద్ద ఈ వంతెనలు నిర్మించాలన్నది అప్పట్లో ప్రతిపాదన. వాటితో పాటు ఓఆర్ఆర్ మార్గంలో 12 ప్రధాన వంతెనలు, 51 చిన్న వంతెనలు కడతారు.

ఓఆర్ఆర్‌కు పూర్తిగా లోపల ఉన్న, ఓఆర్ఆర్ వెళుతున్న మండలాలు: 40

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో 87 గ్రామాల మీదుగా ఈ రహదారి వెళుతుంది.

ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో కంచికచర్ల, వీరులపాడు, జి.కొండూరు, మైలవరం, ఆగిరిపల్లి, బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు, కంకిపాడు, తోట్లవల్లూరు కలిపి 10 మండలాల్లోని 49 గ్రామాల మీదుగా వెళ్తుంది.

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో కొల్లిపర, పొన్నూరు, తెనాలి, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు, మేడికొండూరు, యడ్లపాడు, తాడికొండ, పెదకూరపాడు, అమరావతి మండలాల్లోని 38 గ్రామాల మీదుగా సాగుతుంది.

ఓఆర్ఆర్ పరిధిలోని పట్టణాలు, గ్రామాల్లోని జనాభా సుమారు 40 లక్షలు

# బేతుపల్లి చెరువు ఘాట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ,డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.





**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మండలం పరిధిలోని బేతుపల్లి పెద్ద చెరువు వద్ద శ్రీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టినాయన) చే నిర్మించబడిన బేతుపల్లి పెద్ద చెరువు ఘాట్ ను శనివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించినారు.
అనంతరం వన మహోత్సవం సందర్భంగా బేతుపల్లి పెద్ద చెరువు కట్ట ప్రక్కన మొక్కలను నాటినారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్



**చేగుంట జులై ,06 (సీకే న్యూస్ ) రిపోర్టర్ కొండి శ్రీనివాస్ :** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ప్రాథమిక పాఠశాల, వడియారం లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట ప్రార్థన సమయంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని, ప్రతిరోజు విద్యార్థి వస్తనే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమయితాయని అర్థమవుతాయి అని,ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి హెూంవర్క్ ను పూర్తి చేయాలని, మన ఊరు మనబడి నిధులు త్వరగా మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తానని, బీసీ హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు పంపే విధంగా ప్రయత్నం చేయాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో భయం పోగొట్టే విధంగా విద్యా బోధన ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, లీలావతి, విజయలత, సిద్ధిరాములు ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, రావుల వెంకటేష్, రేఖ,శారదా,సుధాకర్ రెడ్డి,సురేందర్, నాగరాజు,అమరేశ్వరి,సరస్వతి,సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8వ తేదీన ఉచిత కంటి పరీక్షలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**భద్రాచలంలోని పాత ఎల్ఐసి కార్యాలయం ఎదురు గా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయము నందు వరంగల్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఈనెల 8వ తేదీ సోమవారం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచితముగా పరీక్షలు నిర్వహించి క్యాటరాక్ట్ కలిగిన వారిని (శుక్లాలు) అదే రోజు ఆసుపత్రి వారి వాహనముల లో వరంగల్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి తీసుకువచ్చి మన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద దింపుతారు. వరంగల్ లో ఆపరేషన్ చేసి ఉచిత భోజన వసతి కల్పించి ఉచితంగా మందులు ఇస్తారు అని అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యాలయము నకు వచ్చినప్పుడు హెల్త్ కార్డు తప్పని సరిగా తీసుకురావలసి నదిగా తెలిపారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, హెల్త్ కార్డు కలిగిన పోలీసు వారు, జర్నలిస్టులు వారిపై ఆధారపడిన వారు కూడా అర్హులే, ఈ కంటి పరీక్షా శిబిరం లో ఆరోగ్యశ్రీ కలిగిన వారు ఉచిత రేషన్ కార్డు కలిగిన వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కావున ఈ అవకాశాన్ని ఉపయోగించు కొనుటకు ఈనెల 8వ తేదీ సోమవారం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయమునకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవలసి నదిగా ఆల్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కే ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు వై మంగయ్య, ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, టి శివప్రసాద్, నాయకులు నాళం సత్యనారాయణ, బి రాజు, కిషన్ రావు, యాటకాని సత్యనారాయణ, ఐలయ్య, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, ఎం వి ఎస్ నారాయణ, ఐ వి సత్య నారాయణ, పంపనా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు స్క్రీనింగ్ క్యాంప్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,**సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని సింగరేణి యావత్తు చేపట్టిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల స్క్రీనింగ్ క్యాంప్ మణుగూరు ఏరియాలోనూ కొనసాగుతుంది. శనివారం ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ను సందర్శించి స్క్రీనింగ్ క్యాంప్ ను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... వారం రోజుల పాటు నిర్వహించబడుతున్న ఈ క్యాంప్ లో కాంట్రాక్ట్ కార్మికులకు అత్యాధునిక వైద్య పద్ధతుల్లో హైట్, వెయిట్, బిపి %ఉ% పల్స్ రేట్, జిఆర్బిఎస్. ఈసిజి, క్రానిక్ డిసిస్ హిస్టరీ, తదితర గుండే సంబందిత వ్యాధుల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చాలా మంది గుండెపోటుతో ఆకస్మిక మరణం పాలు అవుతున్నారు. దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా కార్మికులకు వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ స్క్రీనింగ్ క్యాంప్ లో పాల్గొనే కాంట్రాక్ట్ కార్మికులకు గుణ్ణంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు జీవన శైలి మరియు పౌష్టిక ఆహార అలవాట్లతో గుండే సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్య పరిరక్షణ పై తీసుకోవలసిన జాగ్రత్తల పై కూడా అవగాహన కల్పించాలని వైద్య బృందానికి సూచించారు. ఈ స్క్రీనింగ్ క్యాంప్ లో శనివారం వరకు 3574 కాంట్రాక్ట్ కార్మికులకు గాను 363 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించే దిశగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా అన్నీ గనులలో క్యాంపుల వద్ద ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డివై.సిఎంఓ మేరీ కుమారి , మెడికల్ సూపరిండెంట్ శేషగిరి రావు , సురేశ్ , రవి కుమార్ , రమణ , ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డివిఎస్ఎన్ ప్రవీణ్ , మ్యాట్రిన్ సారహ్, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి పౌరుడు కొనసాగించాలి, గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



**సీకే న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:**జూలై 6 న డా. బాబూ జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా మందకృష్ణ మాదిగ నాయకత్వం బలపరుస్తూ %బాజ% కమ్యూనిటీ హాల్ ముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, దళిత హక్కుల పరిరక్షకుడు, పరిపాలన దక్షకుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని ,డా.బాబూ జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగనున్నాయి. దేశసమగ్రతకు, జాతి సమైక్యతకు కృషి చేసి,భారత రాజ్యాంగానికి కాపలాదారుడుగా వ్యవహరించి దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆ మహనీయుని ఆశయాలను ఈ దేశంలో ఉండే ప్రతి పౌరుడు కొనసాగించలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పుట్ట దేవరాజు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, కొట్టే శంకర్ , జి శ్రీనివాస్, కె రవి, మునిగాల కరియప్ప, కొట్టే శంకర్ రాహుల్ రమేష్ పాల్గొన్నారు.

## జూలూరుపాడు పోలీసు వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథీరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోని పలు గ్రామాలలో పోలీస్ శాఖ వారి పై అధికారుల ఆదేశాలు మేరకు జూలూరుపాడు పోలీసు వారు జూలూరుపాడు పాపకొల్లు క్రాస్ రోడ్ నందు ఆటో డ్రైవర్ల లు ఓనర్లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు ఈ అవగాహన సదస్సులో మైనర్ పిల్లలకు టూవీలర్ గాని ఆటోలు గానీ ఫోర్ వీలర్ గాని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్ డ్రైవింగ్ ఇచ్చినట్లయితే ఫైన్ తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని అదేవిధంగా వెహికల్ డ్రైవింగ్ చేసేటప్పుడు మత్తు పానీయాలు డ్రగ్స్ మరియు గంజాయి మద్యపానం లాంటి సేవించి డ్రైవింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని జూలూరుపాడు ఎస్ఐ తో పాటు జూలూరుపాడు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆటో ఓనర్ పాపకొల్లు క్రాస్ రోడ్ యూనియన్ అధ్యక్షులు పత్తిపాటి మహేష్ కార్యదర్శి గార్లపాటి వీరభద్రం రామారావు నరసింహారావు ఎస్కే బుడెన్ పాషా నిమ్మటూరి లచ్చయ్య బానోతు నాగేశ్వరరావు దానేలు తదితరులు పాల్గొన్నారు

## కృషి ఐటిఐ మరియు సమర్ధనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన....






**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 06:**వికలాంగుల సాధికారత కలిగిన వ్యక్తుల కోసం సమర్ధనమ్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జాబ్ మేళా వికలాంగులకు ఉపాధి మరియు కెరీర్ వృద్ధికి అవకాశాలను కల్పించడం ద్వారా వికలాంగులకు సాధికారత కల్పించే లక్ష్యంతో సమర్ధనం ట్రస్ట్ ఫర్ ది డిజేబుల్డ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం 6 జూలై 2024న యాదాద్రి భువనగిరి జిల్లా,భువనగిరి బంజారాహిల్స్ లో ఉన్న శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జరిగింది.జాబ్ మేళా ప్రోగ్రాం కు డిఆర్డిఏ నుండి జేడీఎం కొత్తపల్లి రాజుగారు, మరియు పాన్ ఇండియా ప్లేస్మెంట్ హెడ్ సమర్ధన్ ట్రస్ట్ బెంగళూరు నుండి కె. సతీష్ గారు తో పాటు ఎన్ మల్లికార్జున్ హెచ్ ఆర్ హెడ్ ,మరియు పి శ్రీనివాస్ రిజినల్ హెడ్ గారు మరియు ప్లేస్మెంట్ హెడ్ క్రితం ఎం శ్రీనివాస్ గారు, సెంటర్ హెడ్ నల్లపు శ్రవణ్ గారు పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కృషి ఐటిఐ మరియు సమర్ధన ట్రస్ట్ వారు సంయుక్త పర్యవేక్షణలో జాబ్ మేళాను స్థానిక శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో నిర్వహించినారు.ఈ సందర్భంగా కృషి ఐటిఐ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.జాబ్ మేళా నందు దాదాపుగా 956 మంది అభ్యర్థులు హాజరవగా దానిలో 118 మంది విద్యార్థులు జాబ్ కొరకు అర్హత సాధించారు.
అని తెలియజేయుటకు ఎంతో సంతోషంగా ఉంది.మా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇలాంటి జాబ్ మేళాలను నిర్వహించుటకు ముందుంటామని అన్నారు.సమర్ధన ట్రస్ట్ పాన్ ఇండియా ప్లేస్మెంట్ హెడ్ మాట్లాడుతూ
సమర్ధనం ట్రస్ట్ యొక్క ఈ చొరవ,సమగ్రతను పెంపొందించడానికి మరియు వికలాంగులకు వారి నైపుణ్యాలు మరియు ప్రతిభను కాబోయే యజమానులకు ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడానికి దాని నిబద్ధతను నొక్కి చెప్పింది.జాబ్ ఫెయిర్‌లో వివిధ రంగాలకు చెందిన విభిన్న శ్రేణి యజమానులు ప్రదర్శించారు, వైకల్యాలున్న ఉద్యోగార్థులకు కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి, ఇంటర్వ్యూలలో పాల్గొనడానికి మరియు సంభావ్య యజమానులతో కనెక్ట్ అయ్యే అవకాశాన్ని అందిస్తుంది.”వికలాంగులతో సహా ప్రతి ఒక్కరికీ శ్రామికశక్తికి అర్థవంతంగా సహకరించడానికి సమాన అవకాశాలు సృష్టించబడ్డాయి” అని అన్నారు.డి ఆర్ డి ఏ నుండి జె డి ఎం కొత్తపల్లి రాజు మాట్లాడుతూ “ఈ జాబ్ ఫెయిర్ లాభదాయకమైన ఉపాధి ద్వారా వికలాంగులను కలుపుకొని పోవడాన్ని ప్రోత్సహించడానికి మరియు సాధికారత కల్పించడానికి మా కొనసాగుతున్న ప్రయత్నాలకు నిదర్శనం.” అని అన్నారు.రీజనల్ హెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ తో నైపుణ్యం ఉన్నవారికి ఎప్పుడు మంచి అవకాశాలే ఉంటాయని అన్నారు.సెంటర్ హెడ్ నల్లపు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ..ఇలాంటి జాబ్ మేళాలను ఎక్కువగా నిర్వహిస్తామని అన్నారు.
ఈ జాబ్ మేళా నందు కృషి ఐటిఐ ప్రిన్సిపల్ రామోజీ రమేష్ శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణ్ రెడ్డి మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి.

- సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ .




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** పాలస్తీనా అనా 1948 నుండి తీవ్ర స్థాయిలో ఇజ్రాయిల్ పాలకుల దురాక్రమణ హత్యాకాండలకు లోన్ అవుతుందని. ఇజ్రాయిల్ చర్యలు భయంకరమైనవని గాజాపై నిరంతరాయంగా బాంబుదాడులు జరుపుతుందని, దీనికి నిరసనకార్యక్రమం చేయడం జరుగుతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కల్లూరు డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్ అన్నారు. ఈరోజు పాలస్తి నాకు మద్దతుగా హైదరాబాదులో రాజ్ భవన్ ముట్టడిని శాంతి యూతంగా ఆందోళ్ళన చేస్తున్న సిపిఐ (ఎమ్ ఎల్ )మాస్ లైన్ రాష్ట్ర, జిల్లా నాయకులు లను ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్ డిమాండ్ చేశారు. ప్రపంచం సమాజం పాలస్తినియాలకు అండగా నిలుస్తున్నారు అమెరికా. ఇంగ్లాండ్. ఫ్రాన్స్. జర్మనీ లాంటి సామ్రాజ్యవాద దేశంలోని వేలాదిమంది ప్రజలు వీధిలోకి వచ్చి పాలస్తీనా ప్రజలకు మద్దతిస్తున్నారని. భారతీయ శ్రమజీవులు కూడా పాలసీమ మద్దతుగా వీధుల్లోకి రావాలని పిలుపునిచ్చారు. పాలస్తీనా పై అన్ని దాడులను ఇజ్రాయిల్ వెంటనే ఆపాలని, ఇజ్రాయిల్ వెంటనే అన్ని సహాయదబ్బాలగాలని వెనక్కి తీసుకురావాలని, యుఎస్ మరియు ఇతర పచ్చిమ సామ్రాజ్యవాద శక్తులు ఇజ్రాయిల్ కు మద్దతు ఇవ్వడం మానేయాలని, రాఫా మరియు మిగిలిన గాజా పాలస్తీనాలో మానవత సహాయాన్ని అనుమతించాలని, హైదరాబాదులో అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు కోర్స వెంకటేశు,కందిమల్ల ప్రసాద్, అలివేలు, కేశవరావు, హనుమంతు,శ్రీను, చెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ కంపెనీ ఎదుట కార్మికులు ఆందోళన

న్యాపరమైన డిమాండ్లను పెంచాలని





**సి కె న్యూస్ : షాద్ నగర్ 6:** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట పెంచాలని కొత్తపేట్ లోనీ వెంకటేశ్వర హేచరీస్ ప్రైవేట్ కంపెనీ ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. న్యాయపరమైన డిమాండ్లను కంపెనీ యజమాన్యం తక్షణమే అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. పనికి దగ్గ వేతనం సకాలంలో అందించాలని, విధులు నిర్వహిస్తున్న సమయంలో రక్షణ పరికరాలు, వైద్యం వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ యొక్క ఆందోళన కార్యక్రమంలో శ్రీశైలం,ఆంజనేయులు, కుమార్, రఘు, శ్రీకాంత్, రవి, జంగయ్య,యాదయ్య, గుండాల రాములు, కే జంగమ్మ,ఈ అంజమ్మ,అరుణ, మంగమ్మ, మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు

# వర్షాకాలం దృశ్య ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పి. ఓ తెలిపారు.







- గిరిజన గ్రామాలలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా
- ప్రత్యేక వైద్య సేవలు అందించాలి.
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06** :గిరిజన గ్రామాలలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నందున సంబంధిత వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి గిరిజనులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని, అలాగే గ్రామాలలో నీరు నిలువ ఉండకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శనివారం చర్ల మండలంలోని సత్యనారాయణ పురం లో ఇంటింటికి తిరిగి శానిటేషన్ కి సంబంధించిన పనులను ఆయన పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి ముందు మరియు వీధులలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, మురికి నీరు నిలువ ఉండుటవలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు విజృంభిస్తాయని, అందుకు సంబంధిత పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటి ముందు పాత టైర్లు గాని, కూలర్లు కానీ, తొట్టిలలో నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు పారబోసేలా ప్రజలకు తెలియజేయాలని, అలాగే వీధులలో మరియు ఇంటి లోపల దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, స్ప్రే చల్లించాలని అన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి ముందు నీరు నిలువ ఉండే వస్తువులు ఏవి ఉంచకూడదని, ఆరు బయట నీరు నిల్వ ఉన్నచోట వెంటనే పంచాయతీ సిబ్బందికి తెలియజేసి దోమల మందు పిచికారి చేయించాలని, అలాగే కాచి వడపోసిన నీటిని తాగాల ని అన్నారు. అనంతరం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల లో మలేరియా ,డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్న వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో డి ఎం హెచ్ ఓ కు ఫోన్ ద్వారా సంప్రదించి కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరు బాగాలేదని డెంగ్యూ, మలేరియా కేసులు అధికంగా ప్రబలుతున్న మరియు ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు కూడా సరైన వైద్యం అందడం లేదని సిబ్బంది పై శాఖ పరమైన చర్య తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం డెంగ్యూ వ్యాధి సోకిన పేషంట్ల ఇంటికి వెళ్లి సరైన వైద్య పరీక్షలు చేయించుకోని, క్రమం తప్పకుండా మందులు వాడాలని అలాగే ఇంటి బయట ఇంటి లోపల దోమల మందు పిచికారి చేయించుకోవాలని ఆయన వారికి సూచించారు. సంబంధిత వైద్య సిబ్బంది డెంగ్యూ వ్యాధి ప్రబలిన గ్రామాలలో ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి మరియు ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేసి డెంగ్యూ, మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. సంబంధిత జిల్లా వైద్యాధికారి సమస్యత్మక మండలాలు గ్రామాలలో తప్పని సరిగా దోమల మందు పిచికారి మరియు క్లోరినేషన్ చేయించాలని అన్నారు. విధి నిర్వహణలో అశ్రద్ధ వహించిన జూనియర్ పంచాయతీ సెక్రెటరీ ఉదయ్ కుమార్ కి శోకజ్ నోటీసు జారీ చేయాలని డిపిఓ కి ఆదేశించారు. అనంతరం కత్తి గూడెం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బోధిస్తున్న మూల్యాంకమును పరిశీలించి పిల్లల చేత అక్షరాలు రాయించి మూడో తరగతి, నాలుగో తరగతి, ఐదవ తరగతి పిల్లలకు వారికి అర్థమయ్యే రీతిలో అక్షరాలు నేర్పించాలని, లెక్కలు కూడా చెప్పాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు . అనంతరం పిల్లలను మూల్యాంకములో వారి యొక్క నైపుణ్యాలను పరీక్షించి వారికి పెన్నులు, నోటుబుక్కులు బహుకరించారు.

ఈ కార్యక్రమంలో చర్ల ఎంపీడీవో ఈదయ్య ఎంపీ ఓ ఎస్ కే వలి సిడిపిఓ చైతన్య తదితరులు పాల్గొన్నారు.


## మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాగ్యరాజ్




**చేగుంట జులై 06 (. సి కె న్యూస్ ) రిపోర్టర్ .కొండి. శ్రీనివాస:**భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆ మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

## ప్రజాసేవలో ముందుండాలి

- పదవీకి మాత్రమే విరమణ, ప్రజాసేవకి కాదు
- బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్



**సి కె న్యూస్ షాద్ నగర్ : జూలై 6:**జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రజాప్రతినిధుల పదవీ విరమణ సన్మాన సభలో బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాజీ ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవికి మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని అన్నారు, అలాగే అన్ని గ్రామాల్లో తమవంతుగ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, ప్రజలకు అందుబాటులో ఎప్పుడు ఉంటు నిరంతరం ప్రజ సమస్యలు తీరుస్తు పార్టీ అభివృద్ధి కోసం సహయ సహకారాన్ని అందించాలని కోరారు. మండల మాజీ జడ్పీటీసీ బంగారు స్వరూప రాములు, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, రాములు, మాజీ కో అప్షన్ సభ్యులు నర్సింగరావు తదితరులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హఫీజ్, నాయకులు వెంకటేష్, జబ్బార్, రాంరెడ్డి, యాదయ్య, మానయ్య, రామచంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా రోదన.. ఎమ్మెల్యే తో తీరింది ఇప్పుడు ఆవేదన..!

- 24 గంటల్లో సమస్యకు పరిష్కారం
- 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రైతుల విజ్ఞప్తి మేరకు 24 గంటల్లోనే అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- హర్షం వ్యక్తం చేస్తున్న 10 గ్రామాల రైతులు



**( సి కె న్యూస్ )**గత పదేళ్లుగా పది గ్రామాల రైతులు విద్యుత్ సమస్యతో అతలాకుతలం అవుతున్నారు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తాము పడుతున్న బాధలను వివరించగా కేవలం 24 గంటల్లో సదరు రైతుల బాధను అర్థం చేసుకొని ట్రాన్స్ఫార్మర్ సమస్యను తీర్చారు. దీంతో 10 గ్రామాల రైతులు ఎమ్మెల్యే శంకరన్న చల్లగా ఉండాలి అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. షాద్ నగర్ నియోజక వర్గంలోని కొందుర్గ్ మండలం ఆగిర్యాల, వెంకిర్యాల విశ్వనాథ్ పూర్, తంగెళ్లపల్లి, తిరుమల దేవుని పల్లి, ఘాటియ తాండ, నాగార్జున హచరిస్ రైతులు కరెంట్ ఓవర్ లోడ్ తో విద్యుత్ అంతరాలను ఎదుర్కొంటూన్నారు. ఇట్టి సమస్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో వెంటనే మాట్లాడి 24 గంటల్లోనే 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆగిర్యాల గ్రామంలో 33 కేవీ సబ్ స్టేషన్ 5 ఎంవిఏ సామర్థ్యంతో మంజూరు చేయబడింది. చాలా కాలంగా రైతులు కరెంటు అంతరాలను, ఓవర్ లోడ్ సమస్యలతో సతమతం అవుతున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో 24 గంటల్లో 5 ఏంవిఏ పవర్ ట్రాన్సూర్ ను మంజూరు చేయించుకోవడమే కాకుండా వెంటనే పనులను కూడా ప్రారంభించడంతో 10 గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారంతో దాదాపు 10 సంవత్సరాల నిరీక్షణకు నిరీక్షణకు తెరపడిందని రైతంగం అభినందనలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే చూపిన చొరవ ను ఎప్పటికీ మర్చిపోలేము అని రైతులు తెలియజేస్తున్నారు..

## చిన్నారి పిల్లల మధ్య గౌతమ్ సూర్య జన్మదిన వేడుకలు..





- అన్నారుగూడెం అంగన్ వాడీ కేంద్రాలకు బీరువాలు వితరణ..
- మాజీ సర్పంచ్ మమత, జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు చేతులుమీదుగా పంపిణీ..

**ఖమ్మం / తల్లాడ / జులై 06లిసీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు మనవడు దూదిపాళ్ళ రాధిక, లక్ష్మణ్ దంపతుల కుమారుడు గౌతమ్ సూర్య జన్మదిన వేడుకలను శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న 8 అంగన్వాడి కేంద్రాలకు బీరువాలను వితరణగా అందించారు. వాటిని గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తొలుత గౌతమ్ సూర్య జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జన్మదిన వేడుకలు సందర్భంగా చిన్నారులకు బీరువాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సుమారు లక్ష విలువ చేసే బీరువాలను అందించి పేద విద్యార్థులకు అండగా ఉండటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్, అంగన్వాడి కేంద్ర ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, మారెళ్ళ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మారెళ్ళ మోహన్ రావు,సెక్రటరీ వేణు అంగన్వాడి టీచర్లు,ఆయాలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ను దింపాలి
- ఎవరూ ఆ ధైర్య పడొద్దు రానున్న రోజుల్లో అధికారం మనదే
- కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి





**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పానుగల్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన మండ్ల ఆంజనేయులు కు శస్త్ర చికిత్స జరగడం తో బాధితుడిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి అలాగే కొత్త పేట మాజీ సర్పంచ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల రమేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు మృతుడి కుటుంబ సభ్యులను కలసి ఆయన ధైర్యం చెప్పారు అలాగే దావుత్ ఖాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగేష్ నాయుడు నాయనమ్మ కొంకల నాగమ్మ మృతి చెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు అనంతరం ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధికారం మనదేనని గుర్తు చేశారు మాయ మాటల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు నిద్రపోకుండా పనిచేయాలని కార్యకర్తలకు గుర్తు చేశారు రానున్న రోజుల్లో అందరినీ ఆదుకుంటామని ఆయన మాట్లాడుతూ తెలిపారు మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య నాయుడు ,గోపాల్ రెడ్డి, రంగాపురం శివారెడ్డి,రాజేష్ రెడ్డి,బాలస్వామి యాదవ్,భాస్కర్ రెడ్డి,తిలకేశ్ గౌడ్, నరసింహ,ప్రవీణ్ రెడ్డి,రాంబాబు నాయక్, నవీన్ రెడ్డి, శ్రీనివాసులు, రాంబాబు, అశోక్, స్వామి, రాములు, వెంకట్ రాములు ,ధర్మారెడ్డి కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**సీకే న్యూస్ ప్రతినిధి,** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి, టీ యూ డబ్ల్యూ జే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యంబ నర్సింహులు, పొంతంశెట్టి కరుణాకర్ లు.....





సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 6, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం నిరంతరం ముందుండి పోరాడుతుందని టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్ లు అన్నారు. శనివారం ఆలేరు లో జరిగిన ఆ సంఘం మండల కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రం లోనే కాదు దేశంలోనే గొప్ప గుర్తింపు కలిగిన సంఘం తమదేనన్నారు. జర్నలిస్టు లందరికీ ఇండ్ల స్థలాలతో పాటు, ఇందిరమ్మ ఇండ్లను నిర్మింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సమాజానికి దోహదపడే మంచి వార్తలు రాసి,మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అమరులైన జర్నలిస్టులకు నివాళులు అర్పించారు. నూతన సభ్యులుగా జేరిన పలువురికి సభ్యత్వాలను అందజేశారు.అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశం లో ఆలేరు, మూటకొండూర్ మండలాల నాయకులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా, తోట మల్లయ్య, పీ.మాధవ రెడ్డి, ముల్లెక్కల రవి కుమార్, సురుపంగా శ్రీనివాస్, ఉస్మాన్, మహేందర్, భైరి విశ్వనాథం, జూకంటి బాబు, కొరుటూరి ఉపేందర్, పోతుగంటి సంపత్ కుమార్, సందేన శంకర్, మహమ్మద్ జహంగీర్, శ్రీనివాస్, సిద్ధార్థ తదితరులున్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి ఘనంగా నివాళి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు. దుబ్బ రామకృష్ణ ఆధ్వర్యంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల. కేంద్రంలోని మాజీ భారత ఉప ప్రధాని,స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భగా వలిగొండ మండల కేంద్రంలో ని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా లి%వీ¤ూ% మరియు బిసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పులా మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ డా.బాబూ జగజ్జీవన్ రామ్ గారు వివిధ కేంద్ర మంత్రి పదవులు చేపట్టి దేశానికి చేసిన సేవలు మరువలేనివని,హరిత విప్లవ పితామహుడుగా, తంతి తపాలా శాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకరించి ఆ పదవులకే వన్నె తీసుకువచ్చిన ఘనత ఆయనకే చెందుతుందని.. దేశానికి ఆయన చేసిన సేవలకు గాను ఆయనకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఇప్పటివరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని ఒక దళిత నాయకుడు అని అగౌర పరుస్తున్నారు ఇప్పటికైనా స్పందించి భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పల్లెల రామచంద్రర్ బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాల మహానాడు రాపోలు పవన్ ఎమ్మార్పీఎస్ బి నాయకులు కోళ్ల జాంగిరి . దర్గాయి దేవేందర్, ప్రసాద్ వెంకట గల్ల మహేష్ దుబ్బ మహేష్ పల్లెర్ల సతీష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.................

ఇట్లు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

## విజయవాడ కనకదుర్గ ఆలయంలో బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పూజలు గడ్డం సిద్దులు...




సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 6, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం సిద్ధులు విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ ప్రాంగణంలో ఈరోజు తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామ పంచాయతీ ప్రజలకు అండగా 'పొదెం'...

- స్థానిక ప్రజలు, నేతలతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వద్దకు.
- 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని గట్టి పట్టు.
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం.
- అనుకూల వాతావరణ ఉంది.
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06, భద్రాచలం కు చెందిన ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీల వ్యవహారం పై ఆది నుంచి పోరు బాట నిర్వహిస్తూ వస్తున్న భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య మరో మారు ఈ ప్రాంతాలకు అండగా నిలబడ్డారు. హైదరాబాద్ వేదికగా శనివారం తెలంగాణ, ఆంధ్ర సీఎం రేవంత్ రెడ్డిలు విభజన అంశాలపై చర్చించనున్న నేపథ్యం లో పోదాం వీరయ్య ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల తదితర ఐదు గ్రామపంచాయతీ ప్రజలతో, అక్కడి వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కని శనివారం ప్రత్యేకంగా కలిశారు. ఈ ఐదు గ్రామ పంచాయతీ ప్రజల ఇబ్బందులను, తెలంగాణ లో ఎందుకు కలపాలన్న వాదనను వినిపించారు. ఈ ఐదు గ్రామ పంచాయతీలు భద్రాచలంలో కలిపితే తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న చారిత్రక ప్రాంతం భద్రాచలం అభివృద్ధి జరిగి తీరుతుందని, అది తెలంగాణ రాష్ట్రానికే వైభవం ఇస్తుందని బట్టికి పొదెం వెల్లడించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా పొదెం పేర్కొన్నారు

**అనుకూల వాతావరణం ఉంది : పొదెం**

భద్రాచలంకు చెందిన ఐదు గ్రామ పంచాయతీలు మళ్లీ భద్రాచలంలో కలిసే అవకాశం ఉందని ఎందుకు సానుకూల వాతావరణం ఏర్పడిందని ఏఐసీసీ మెంబర్, టి పి సి సినీరు ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచల మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా... కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఈ విషయాన్ని పొందుపరచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇప్పటికే ఈ విషయంపై కట్టుబడి ఉందని,ఆంధ్ర సీఎం చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందిస్తారని నమ్మకం తమకు ఉందన్నారు. ఈ ప్రాంతాలను తెలంగాణలోకి తీసుకొచ్చుకుంటే... ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న భద్రాచలం కు పూర్వ వైభవం వస్తుందని, ఇది తెలంగాణకే శోభ తెస్తుందని అన్నారు.

# షటిల్ బ్యాట్మెంటల్ శరీరక ధారుద్యం, మానసికోల్లాసానికి ఉపయోగం

- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి విజేతలకు బహుమతులు అందజేత







సీ కే న్యూస్ యువత షటిల్ ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారనీ శారీరక ధారుడ్యానికి, మానసికోల్లాసానికి ఈ ఆటను ఎంచుకుంటున్నారని యువతకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన 10వ రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మరియు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. యువత బ్యాడ్మింటన్ పోటీల్లోనూ సత్తా చాటుతున్నారని అన్నారు. యువకులు నిత్యం షటిల్ సాధన చేయడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. సాయంత్రం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు, ఉదయం ఐదు నుంచి ఏడు గంటల వరకు అన్ని వర్గాల వారు వయసుతో సంబంధం లేకుండా బ్యాడ్మింటన్ సాధన చేస్తున్నారని పేర్కొన్నారు. సింగిల్, డబుల్స్ విభాగంలో ప్రాక్టీస్ చేసుకోవచ్చని, వ్యాయామం కోసం నడక, రన్నింగ్ వంటి వాటికి బదులుగా ఎక్కువ శ్రమ కలిగించే షటిల్ ఆడుతున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. అందరూ ఆడే విధంగా సమయం కేటాయించుకుంటూ నిత్యం సాధన చేయడం ద్వారా భవిష్యత్తులో అనేక ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు..

# బి.ఆర్.ఎస్ కార్యకర్తలను కొట్టిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్న గొంగిడి...



సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 6,యాదగిరిగుట్ట పోలీసులు అకారణంగా పేదలైన బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి కొట్టడం దారుణమైన విషయమన్నారు బీఆర్ఎస్ నాయకులు డీసీసీబీ మాజీ చెర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి...అధికార పార్టీ నేతల ఒత్తిడి మేరకు బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి కొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు యాదగిరిగుట్ట పోలీసులు దాడిలో గాయపడినట్లు చెప్పిన ఆకుల రాజశేఖర్,సాయి అనే ఇద్దరిని ఇంటికి వెళ్లి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న డీసీసీబీ మాజీ చెర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి తమ ప్రభుత్వ హయాంలో ఇలాంటి దాడులు ఎప్పుడు చూడలేదని అధికార పార్టీ నేతల ఒత్తిడి మేరకు పోలీసులు పని చేస్తే తాము భయపడే ప్రసక్తే లేదన్నారు. పోలీసుల చర్యను పార్టీలకు అతీతంగా ఖండించాలని, బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి తీవ్రంగా కొట్టిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు పోలీసులు మరోసారి ఇలాంటి ఘటనలకు పాల్పడకుండా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సదరు పోలీసులపై చర్యలు తీసుకోకపోతే విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర స్థాయిలో పోరాటం చేస్తామన్నారు...

## అభిమాన నాయకుడు (మాజీ ఎమ్మెల్యే) తో పుట్టిన రోజు జరుపుకున్న కార్యకర్త మాసుం




సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్ :కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన అంగవైకల్యం కలిగి ఉన్న మాసుం గతంలో మాజీ ఎమ్మెల్యే కి తన సమస్యను విన్న వించగా వారికి ద్విచక్ర వాహనాన్ని అందించిన మాజీ ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి. ఆ అభిమానంతో శనివారం మాసుం తన పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొల్లాపూర్ కు వస్తున్న సందర్భంగా ఆయన కొరకు వేచి చూసి ఆయన పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే ఆయనతో కలిసి పుట్టిన రోజు వేడుకను జరుపుకోవడం జరిగింది ఎంతో ప్రేమ తో తన పుట్టిన రోజు ను తన అభిమాన నాయకుడు ఇప్పించిన ద్విచక్ర వాహనం పై జరుపుకోవడం జరిగింది అనంతరం మాసుం మాట్లాడుతూ హర్షన్న సమక్షం లో నా పుట్టిన రోజు జరుపుకోవడం నాకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు అధికారంలో ఉన్న లేకున్నా నివ్వే మా అభిమాన నాయకుడివి అన్నా ...అంటూ , మాసుం సంతోషంతో ఆనందాన్ని వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భీరం హర్ష వర్ధన్ రెడ్డి మాసుం ను నిండు నూరెళ్ళు ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్త హాథిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దిబ్బెందుల సాయికుమార్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెంగల గురునాథం మాదిగ జూలూరుపాడు సుజాతనగర్ ఇంచార్జ్ మాట్లాడుతూ

భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలనాదృక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే,

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు హక్కుల కోసం పోరాటంచేసి హక్కులను తీసుకవస్తె వాటిని అమలు అయ్యే విధంగా పార్లమెంట్లో మంత్రిగా ఉండి, ఆ చట్టం అమలు చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి దక్కుతుంది అని అన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కాకట్టి కృష్ణ మాదిగ మాజీ మండల అధ్యక్షుడు చాపల మడుగు నరసింహారావు మాదిగ చంగల నరసింహారావు మాదిగ కాకట్ నరేందర్. కాకటి వెంకట్ విజయ్ ఉదయ్ అఖిల్ చిన్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సూరారం గ్రామ 10 కుటుంబాలు



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాతిరామ్ నాయక్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం సూరారం గ్రామ బి ఆర్ఎస్ పార్టీకి చెందిన పది కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లేళ్ళ వెంకటరెడ్డి మరియు మాలోత్ మంగీలాల్ నాయక్.వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ఆదేశానుసారం జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో 10 కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అమలుపరుస్తున్న పథకాలను చూసి ప్రజలు ఆనందం వ్యక్తపరుస్తున్నారని, త్వరలోనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తున్నామని, ఉచిత కరెంట్, మహిళలకు ఫ్రీ బస్, 10 లక్షల ఆరోగ్య భీమా, 500 కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ఇచ్చామని తెలియజేస్తూ, ఇంకా ఎన్నెన్నో పథకాలను త్వరలోనే అమలుపరుస్తున్నామని తెలియజేస్తూ హర్షంవ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం %వీుజ% దుద్దుకురి మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, బానోత్ హథిరాం, చింత జగన్నాథం, భానోద్ ధర్మ, మాలోత్ రాములు, కోర్ర మోతిలాల్, ధరావత్ రమేష్, ధరావత్ బీముడు, బాణాత్ లచ్చు,కీర్యా,భయ్యా రోశయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ఇచ్చిన స్పూర్తితో, భూమి సమస్య పరిష్కారంకై పోరాడుదాం ఏ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్.




**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూలై 6,** శా యిగూడెంలో జరిగిన జిల్లా ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న డేవిడ్ కుమార్ మాట్లాడుతూ

నాటి తెలంగాణ సాయుధ పోరాటం ఇచ్చిన పోరాట చైతన్యంతో , భూపోరాటాలను నిర్మించి, భూమి సమస్య పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు మండారి డేవిడ్ కుమార్ అన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశంలో భూమి సమస్యను గుర్తిస్తూ వ్యవసాయక విప్లవం ప్రాధాన్యతను అజెండా మీదకి తెస్తూ దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా మార్గ నిర్దేశం చేసిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎజెండా మీదికి తెచ్చిన భూమి సమస్య నేటికీ కీలకంగానే కొనసాగుతున్నందున నాటి తెలంగాణ సాయుధ పోరాటం యొక్క ప్రాసాంగికత ఉందని వారు పేర్కొన్నారు. దేశంలో కొనసాగుతున్న అర్ధ ఫ్యూడల్ ఉత్పత్తి సంబంధాల మౌలిక మార్పులు ఏమి రాలేదని వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అర్ధ ఫ్యూడల్ ఉత్పత్తి సంబంధాలకు లోబడే ఉన్నాయని వస్తున్న మార్పులు ఆ సంబంధాలను ప్రభావితం చేసి మార్చే స్థితిలో కానీ, స్థాయిలో కానీ లేవని వివరంగా పేర్కొన్నారు. నేటికీ 65 నుండి 70 శాతం నిరుపేద ప్రజల చేతుల్లో సెంటు భూమి కూడా లేదని భూమి అంత కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అయితే అది వివిధ రూపాల్లో కొనసాగుతుందని తెలిపారు. భారతదేశంలో సాగుకనుకూలమైన భూమి సుమారు 42 కోట్లకు పైగా ఉన్నప్పటికీ ఇంకా వివిధ రకాల కోట్లాది ఎకరాల మిగులు భూములు ఉన్నాయన్నారు. కోట్లాదిగా ఉన్న వివిధ సామాజిక వర్గాలకు అంటే ప్రధానంగా మెజారిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల చేతిలో సెంటు భూమి కూడా లేదని వివరించారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా భూమి సాగవుతుందని వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చాలా నెమ్మదిగాను అసమానంగా ఉందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి శక్తులైన రైతాంగం కార్మిక వర్గంపై దేశ దళారి పాలకవర్గం దాడిని ముమ్మరం చేసిందని, వారి హక్కులను హననం చేసే విధానంలో భాగంగా మూడు సాగు నల్ల చట్టాలను లేబర్ కోడ్స్ ను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటన్నిటిపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు చిర బోయిన రాజయ్య, ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, పి.ఓ.డబ్ల్యూ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పి.వై.ఎల్.జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, ఇఫ్టూ జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ను మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్



**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:** ఖమ్మం ఆసుపత్రుల పర్యవేక్షక అధికారి (డిసి హెచ్ఎస్) గా నియమితులైన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుని హైదరాబాదులోని సెక్రటేరియట్లో ఆయన కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు రాజశేఖర్ గౌడ్ ని సన్మానించారు. శాలువా కప్పి అభినందించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న నేపథ్యంలో... ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించాలని రాజశేఖర్ గౌడ్ కి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా వడ్ల అరవింద్

- నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్



**సి కె న్యూస్ షాద్ నగర్: జులై 6 :** బిజెపి పార్టీ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు నూతనంగా ఎన్నికైనా వడ్ల అరవింద్. శనివారం జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం నర్సప్ప గూడ గ్రామానికి చెందిన వడ్ల అరవింద్ ను రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఈ మేరకు ఆయనకు రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధికార ప్రతినిధి వడ్ల అరవింద్ మాట్లాడుతూ,,నాపై నమ్మకాన్ని పెట్టి నన్ను జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులకు నాకు సహకరించిన నియోజకవర్గం,మండలాల అధ్యక్షులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ మండలాల ఆయా శాఖల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పాఠశాల విద్యార్థులతో వన మహోత్సవ ర్యాలీ.

- విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ.
- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.






**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మండల పరిధిలోని గంగారం గ్రామంలోని శ్రీ దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొని పాఠశాల విద్యార్థులతో వన మహోత్సవ ర్యాలీని నిర్వహించినరు.

అనంతరం పాఠశాల విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు,శ్రీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టినాయన) ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతులు మీదుగా నోట్ పుస్తకాలు పంపిణీ జేశారు,మొన్న జరిగిన 10వ తరగతి పరీక్షలలో పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వై. లిఖిత 9:5(1 ర్యాంక్), అర్. భవన శ్రీ 9:2(2 ర్యాంక్), వి.శ్రావ్య 9:2(2ర్యాంక్), బి. లక్ష్మీ ప్రశాంతి 9:2(2 ర్యాంక్) వచ్చిన విద్యార్థులకు దాసరి వెంకటరామిరెడ్డి ,దాసరి మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రైస్ మని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 272 పోస్టులను ప్రత్యక్ష నియమకాలు కోసం రాత పరీక్ష తేదీ ఖరారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 06,** సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 10 కేటగిరిలలో గల 272 పోస్టులైన మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్), మేనేజ్మెంట్ ట్రైనీ( ఎఫ్,ఏ), మేనేజ్మెంట్ ట్రైనీ ( పర్సనల్), మేనేజ్మెంట్ ట్రైనీ ( ఐఈ), జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రైనీ (హైడ్రో జియాలజిస్ట్), మేనేజ్మెంట్ ట్రైనీ ( సివిల్), జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, జనరల్ డ్యూటి మెడికల్ ఆఫీసర్, సబ్ ఓవర్సీస్ ట్రైనీ పోస్టులను ప్రత్యక్ష నియామకాల (ఎక్టర్నల్) పద్ధతిలో భర్తీ చేయుటకు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 20 జూలై 2024 మరియు 21 జూలై 2024 తారీఖుల లో హైదరాబాద్ నందు కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించ బడునని, కావున అభ్యర్థులు సింగరేణి సంస్థ వెబ్సైట్ (%ఫ్త్రజూం://ంఎఎశ్రీఎఱఅవం.ఛశీఎ%) ద్వారా అడ్మిట్ కార్డ్/ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేకొనవలెనని మరియు అభ్యర్థుల మెయిల్ ఐడి కి కూడా డౌన్లోడ్ చేసుకొవటానికి లింక్ కూడా పంపించటం జరిగినధి అని, పరీక్ష తేదీ, సమయం మరియు సెంటర్ పేరు హాల్ టికెట్ నందు పోస్టుల వారిగా పొందుపరిచామని జిఎం (సెక్యూరిటీ) /జిఎం (పర్సనల్) వెల్ఫేర్ మరియు ఆర్సి బి.ఆర్. ధీక్షితులు తెలిపారు.

ఈ సంధర్భముగా జిఎం(సెక్యూరిటీ) జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి బిఆర్ ధీక్షితులు మాట్లాడుతూ పోస్టులన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) ద్వారా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోస పోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్ మరియు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేయాలని అటువంటి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, పేర్కొన్నారని తెలిపారు.

# నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యం



**(సి కె న్యూస్ రమణయ్య)** రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ నివాసంలో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశం అనంతరం మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ,ఆనంరామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కావ్యా కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ప్రజాప్రతినిధుల సమావేశానికి హాజరై వివిధ అంశాలపై చర్చించిన కలెక్టర్ ఆనంద్, జేసీ సెతుమాధవన్ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉమ్మడి నెల్లూరు జిల్లాను సర్వనాశనం చేశారు. ఏ విషయంలోనూ వృద్ధి లేదు దగదర్తి ఎయిర్ పోర్టు, దుగరాజపట్నం పోర్టును సాధించుకోవాల్సిన బాధ్యత మాపై ఉందిఇఫ్కో కిసాన్ సెజ్ లో 2 వేలు ఎకరాలు ఖాళీ, ముత్తుకూరులో రిలయన్స్ భూములు 2200 ఎకరాలు ఖాళీ, పోర్టు ఎస్ఈజెడ్ లో ఐదు వేల ఎకరాలు ఖాళీ....వీటన్నింటిలో పరిశ్రమలు, పెట్టుబడులు తేవడంపై చర్చించాం

కృష్ణపట్నం పోర్టు నుంచి తరలిపోయిన కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరిస్తే ఉద్యోగాలు కోల్పోయిన 12 వేల మందికి తిరిగి ఉపాధి లభిస్తుందిఇరిగేషన్ శాఖ పరిధిలో పార మట్ట ఎత్తకుండానే బిల్లులు చేసుకున్న వైనంపై విచారణ జరపడంపైనా చర్చించాంపీఓటీ చట్టం పేరుతో పేదల గొంతు కోసి వైసీపీ పెద్దమనుషులు తక్కువ ధరలకే భూములు కాజేసిన వైనంపై విచారణ జరపడంతో పాటు తిరిగి పేదలకు భూములు చెందేలా చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లాం జిల్లాలో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చి రైతు బిడ్డలకు న్యాయం జరగడమే ధ్యేయంగా పనిచేస్తాం

# మల్లు నందిని ని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్



**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:** ఖమ్మం ఆస్పత్రుల పర్యవేక్షక అధికారి(డీసీ హెచ్ఎస్)గా నియమితులైన డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్.. శనివారం కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ని సన్మానించారు.. డీసీహెచ్ఎస్ గా నియమితులైన తర్వాత మల్లు నందిని ని రాజశేఖర్ గౌడ్ హైదరాబాదులోని అంబేద్కర్ ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం ఆమెను శాలువా కప్పి సన్మానించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధిర ఏరియా ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని ఆమె రాజశేఖర్ గౌడ్ కి సూచించారు.

# అశ్వరావుపేట ఎస్సై కుటుంబానికి దళిత సంఘాలు అండగా ఉంటాయి..

- ఏజెన్సీ గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవ్..
- అశ్వ

**తల్లాడ, జులై 6 ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం ఘటనలో సీఐపై బదిలీ వేటు వేసి చేతులు దులుపుకుంటే చూస్తూ ఊరుకోమని ఏజెన్సీ ప్రాంత యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ అన్నారు. శనివారం దళిత బహుజన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అశ్వరావుపేటలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేశవ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న దళిత అధికారి శ్రీరాముల శ్రీనివాస్ అదే స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఒక నలుగురు సిబ్బంది వేధింపులు తట్టుకోలేక ఆయనపై కొంతమంది విలేకరులతో తప్పుడు రాతలు రాపిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఆయన్ను అనేక ఇబ్బందులు గురి చేశారు. ఇదే స్టేషన్లో పోలీస్ అధికారికి సహాయ నిరకరణ చేసి విధులు సక్రమంగా చేయలేకపోవడం వల్ల పదేపదే కులం పేరుతో దూషించారని మనస్థాపానికి గురై ఆ దళిత పోలీస్ అధికారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఏ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి నిజా నిజాలు నిగ్గు తేల్చాలి సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు మాత్రమే కాకుండా వారిని సస్పెండ్ చేయాలి. జితేందర్ రెడ్డిని బదిలీ చేయడమే కాకుండా అతనిని పూర్తిగా పోలీసు శాఖ నుంచి తొలగించాలని, ఈ విషయంలో ఎవరి ప్రయోజనాలు ఆశించి సీఐపై బదిలీ వేటు మాత్రమే వేశారు. ఈ వైపు కూడా విచారణ కొనసాగించాలని తప్పుడు రాతలు రాసిన కొంతమంది విలేకరులపై కూడా చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం తరఫున అలాగే ఆదివాసి బీసీ సంఘాల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపై సీట్తో దర్యాప్తు చెపించాలి గౌరవ హైకోర్టు సుమోటోగా ఈ కేసును తీసుకోవాలని అలాగే ఆ సీఐ జితేందర్ రెడ్డి ఇతర సిబ్బందిపై ఎస్సీ ఎస్టీ అత్యాచారి నిరోధక చట్టం కింద కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం



లేనిపక్షంలో న్యాయస్థానం ఇస్తామని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, బాధిత ఎస్సై కుటుంబానికి ఎస్ఐకి అన్నదండగా దళిత బహుజన గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిలబడతామని ఈ కేసు విషయంలో న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, యువజన విభాగం అధ్యక్షులు గంధం బోస్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ కు లేదు : రాచకొండ భార్గవ్




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జూలై6:** నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ అన్నారు. చౌటుప్పల్ మండలంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేటీఆర్ నిరుద్యోగుల గురించి మాట్లాడడం చంపినోడి సంతాప సభ పెట్టినట్లు ఉందని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగులది, ఉద్యమకారుల ఉసురు పోసుకున్న చేతకాని ప్రభుత్వం మీది అని, ఇప్పుడు అమాయక యువతని రెచ్చగొట్టి రోడ్లపైకి లాగుతున్నారని బిఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు.

# లోక్ సభ లో మోదీ స్క్రిప్ట్ నే రాష్ట్రపతి చదివారు

- ఈడీ, సీబీఐ రాజకీయ దాడులు ద్రౌపది ముర్ము కు కనిపించవా..?
- కొత్త పార్లమెంట్ భవనం బీజేపీ వాళ్లకు కూడా నచ్చట్లే
- ఖమ్మం ఎంపీ రామ సహాయం రెడ్డి
- సీపీఐ జిల్లా కార్యాలయానికి వెళ్లిన ఆర్ఆర్ఆర్
- విజయానికి కృషి చేసినందుకు ఆ పార్టీ నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** ఇటీవల జరిగిన లోక్ సభ సమావేశాలప్పుడు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని మోదీ ఇచ్చిన స్క్రిప్ట్ నే చదివారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విమర్శించారు. ఎన్నికల అప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయంలో భాగస్వాములైన సీపీఐ శ్రేణులకు ఖమ్మంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయానికి శనివారం వెళ్లి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కావాలనే, రాజకీయ దురుద్దేశంతోనే ఎమర్జెన్సీ అంశాన్ని ప్రస్తావించారని.. బీజేపీ పాలనలో రాజకీయ కోణంలో జరిగే ఈడీ, సీబీఐ దాడుల ఎమర్జెన్సీ కంటే అది తక్కువేనని అన్నారు. రాష్ట్రపతి ఎమర్జెన్సీ గురించి అంతలా మాట్లాడటం సరికాదని తెలిపారు.

**కార్పొరేట్ తీరు బాలే..**

కొత్త లోక్ సభ భవనం బీజేపీ వాళ్లకు కూడా నచ్చడం లేదని, అది ఓ కార్పొరేట్ ఆఫీస్ తరహాలోనే కనిపిస్తోందని అన్నారు.

అప్పట్లో నాన్న లోక్ సభకు వెళ్ళే సమయంలో నేను ఆయన వెంట పోగా అక్కడ విశాలమైన భవనం ఉండేదనీ, కానీ ఇప్పుడు కట్టిన లోక్ సభ అలా లేదని చెప్పారు. స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లా తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా వ్యవహరించాలని సూచించినప్పటికీ..ఇండియా కూటమి ఎంపీలు మాట్లాడుతున్నప్పుడు మైక్ ఆఫ్ చేస్తున్నారని, ఇది సరికాదని తెలిపారు. బీజేపీకి మద్దతునిచ్చిన టీడీపీ, ఇతర పార్టీల ఎంపీలు కూడా ఉత్సాహంతో లేరని..అన్నారు. నరేంద్ర మోదీ విధానాలతో తీసుకొచ్చిన అగ్నివీర్ కాంట్రాక్టు పద్ధతితో మన సైన్యం ఆత్మస్థైర్యం దెబ్బతిన్నదని,కొన్నేళ్లలో పాకిస్థాన్ ని ఎదుర్కోవడానికి కూడా సత్తువ ఉండదని ఆర్మీ అధికారులే చెబుతుండడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి ఎంపీలు బలంగా పనిచేస్తారని అన్నారు.

**అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తా..**

తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మొత్తం పర్యటించి.. శ్రేణులను, ప్రజలను కలుస్తానని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. తొలుత అశ్వారావుపేట నుంచి అనుకున్నామని, జిల్లా కేంద్రమైన ఖమ్మం నుంచి మొదలెట్టి అన్నిచోట్లకు వెళ్ళబోతున్నానని అన్నారు. తన మన అనే లేకుండా అందరి పక్షాన ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, జిల్లా బాధ్యులు పోటు ప్రసాద్, నాయకులు ద%శీ%డి సురేష్, మహమ్మద్ మౌలానా, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# పేద పిల్లలకి హై క్వాలిటీ హెడ్యుకేషన్....

- త్వరలోనే వీఆర్ స్కూల్, కాలేజ్ రెసిడెన్షియల్ ఓపెన్ చేస్తాం
- వచ్చే అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభించేందుకు కృషి చేస్తాం
- మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయ్
- లేఅవుట్‌లలోనే అధికం
- ఎవరిని వదిలి పెట్టం
- ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశాం
- నివేదికలు రాగానే...లీగల్ యాక్షన్ తీసుకుంటాం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో... అధికారులతో సమీక్షించిన మంత్రులు ఆనం, నారాయణ, అబ్దుల్ అజీజ్
- అధికారులకి దిశా నిర్దేశం



**(సి కె న్యూస్ రమణయ్య)** రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్‌ల విషయంలో చాలా జరిగాయని...ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశామని...నివేదికలు రాగానే...లీగల్ యాక్షన్ తీసుకుంటామని...ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని... రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. నెల్లూరు మంత్రి క్యాంప్ కార్యాలయంలో...రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు... అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మున్సిపల్ శాఖలో జరిగిన అవినీతి, అవకతవకలు, లేఅవుట్ల విషయంపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భండా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్‌ల విషయంలో చాలా జరిగాయన్నారు. ఒక్క నెల్లూరు జిల్లానే కాదని...అనేక జిల్లాల్లో ...అర్బన్ అథారిటీస్, మున్సిపాలటీల్లో అక్రమాలు జరిగాయని...వాటిపైన ఎంక్వైరీ చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు, కడప జిల్లాలకి త్రిమెన్ కమిటీ వేశారన్నారు. ఆ నివేదికలు వచ్చిన తరువాత....ఎలాంటి లీగల్ యాక్షన్ తీసుకోవాలో తీసుకొని ముందుకెళుతామని స్పష్టం చేశారు. మున్సిపల్ శాఖలో అవకతవకలు పాల్పడిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని నారాయణ హెచ్చరించారు.

పేద పిల్లలందరికి హై క్వాలిటీ హెడ్యుకేషన్ ఇస్తా...

వీఆర్ లా కాలేజీ మిద్దెపైన సుమారు 300 మంది విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ క్యాంప్ పెట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో నారాయణ విద్యా సంస్థల నుంచి స్టాఫ్ ని పెట్టి వారికి నెలకి రూ. 6 లక్షలు జీతాలు కూడా ఇచ్చామని చెప్పారు. విద్యార్థులందరికి ఐఐటీ, నీట్ లో కోచింగ్ కూడా ఇప్పించామని తెలిపారు. సుమారు 150 మంది పిల్లలు ఐఐటీ, ఎన్ఐటీ, త్రిబుల్ ఐటీ, బిట్స్ పిలానీ, గవర్నమెంట్ కాలేజీల్లో మెడికల్‌లో చేరడం చాలా సంతోషమన్నారు. అప్పుడు అబ్దుల్ అజీజ్ నెల్లూరు నగరంలో ఊరేగింపు కూడా చేశారన్నారు. అలాంటి రెసిడెన్షియల్ ని వైసీపీ ప్రభుత్వం తీసేయడం దారుణమన్నారు. దానిని మళ్లీ టేకప్ చేస్తానని ఎలక్షన్ చెప్పానని...సుదీర్ఘంగా ఆలోచిస్తున్నానని...కాలేజె కాదని...స్కూల్ నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఓ మోడల్ స్కూల్‌గా చేస్తామని చెప్పారు. స్లమ్ ఏరియాల్లో నివసించే పేదలు, నిరుపేదలందరికి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎలాంటి విద్యను అందిస్తున్నారో... అంతకుమించి నిరుపేద పిల్లలందరికి హై క్వాలిటీ హెడ్యుకేషన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే దీనిపై నేను, మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు చర్చించామన్నారు. ఈ అకడమిక్ ఇయర్ కాదని...వచ్చే ఏడాది నుంచి ప్రారంభించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

అనంతరం దేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.... ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులపై చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో తాగునీటి సమస్యపై పురపాలకశాఖ మంత్రితో చర్చించామని చెప్పారు. అదేవిధంగా అర్థాంతరంగా మున్సిపాలిటీలో ఆగిపోయిన భవనాల స్థితిగతులపై మాట్లాడామన్నారు. మరో వారం రోజుల్లోపు సమగ్రంగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని పురపాలకశాఖమంత్రి ఆదేశించారని ఆనం చెప్పారు. మున్సిపాలిటీకి ఏ విధంగా ఆదాయం వస్తుందనే అంశంపై చర్చించామన్నారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల అనుమతి పొందిన లేఅవుట్స్ ఎన్ని ఉన్నాయని, వాటిలో వచ్చే రెవెన్యూ ఏమైందని చర్చించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ బస్టాండ్‌లో ఉన్న పాతభవనాన్ని తొలగించి, కొత్త బస్టాండ్‌ను నిర్మించడం జరిగిందని, ఎవరు ఆదేశాలు మంజూరు చేశారు, దానికి ఎలా నిధులు సమకూరాయని, అందుకు సంబంధించిన వివరాలను మంత్రి అడిగారని చెప్పారు. ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పై అడిగితే అధికారులు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని ఆనం తెలిపారు. మరోసారి క్షుణ్ణంగా మున్సిపల్ శాఖ అధికారులు, నాయకులతో మాట్లాడి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. నెల్లూరుపాలెం నుంచి ఆత్మకూరుకు వచ్చే నాలుగు లైన్ల రహదారి స్థితిగతులపై చర్చించామన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో నుడా నుంచి కొంతమేర నిధులు ఇస్తామని, ఆ మేరకు ఎక్కడ తక్షణ అవసరం ఉందో ఆ నిధులు ఖర్చు చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆదేశించారని ఆనం చెప్పారు. అలాగే సోమశిల ప్రాజెక్ట్ అప్రాన్ కొట్టుకుపోతే గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అతిత్వరలో ఇరిగేషన్ శాఖ మంత్రి, అధికారులతో చర్చించి సోమశిల ప్రాజెక్ట్ భద్రతపై మాట్లాడుతామని ఆనం చెప్పారు. గడిచిన ఐదేళ్లుగా ఒక్కపైసా కూడా ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేయకపోవడం బాధాకరమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. జిల్లా వరప్రసాధిని అయిన సోమశిల ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయడం మంచిపద్ధతి కాదన్నారు. జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# జగ్జీవన్ రామ్ కు ఎంపీ రఘురాం రెడ్డి నివాళి

- గుర్రాలపాడు వాసులకు ఆసుపత్రిలో పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం:** మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి నివాళులర్పించారు. దేశానికి ఆయన ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆదర్శాలతో ముందుకు సాగుదామని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించండి

వ్యక్తిగత కారణాలతో ఇతరులు గొడ్డలితో దాడి చేయగా తీవ్రంగా గాయపడి నగరంలోని ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు కు చెందిన దాసరి వెంకటేశ్వర్లు, ఆయన కుమారుడు దాసరి సైదులను ఎంపీ రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఎంపీ వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, కర్లపుడి భద్రకాళి, మద్ది కిషోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బీ. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలి

**రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్**






**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో 75వ వన మహోత్సవం పురస్కరించుకుని అటవీ ముఖ్య అధికారిణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చని ఖమ్మం జిల్లా, పచ్చని తెలంగాణ కు మనం ప్రతినబూనాలన్నారు. వాన మహోత్సవంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు ఈ వన మహోత్సవంలో భాగంగా 31.06 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం లక్ష్యం ఇచ్చిందన్నారు. ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా సాధించుటకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని అటవీ అధికారి అన్నారు.

ఈ సందర్భంగా అటవీ బీట్ అధికారి వి. సాంబయ్య అడవుల్లో పెరిగే చెట్ల విత్తనాలను ప్రదర్శించి, అటవీ ఉత్పత్తులు, వాటి ప్రయోజనాలపై అధ్యాపకులు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, కళాశాల అధ్యాపకులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయిస్ చర్చిని సందర్శిస్తారు. ఆ తర్వాత ఉదయం 8: 30 గంటలకు వీడియోస్ కాలనీలోని సాయిబాబా గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 9 గంటలకు సీపీఎం జిల్లా కార్యాలయానికి, ఉదయం 10 గంటలకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్ళనున్నారు. ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయాన్ని కృషి చేసినందుకు నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపనున్నారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి ఎస్ ఆర్ గార్డెన్స్ సమీపంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. ప్రజలు నేరుగా వచ్చి తనను కలవొచ్చని, సమస్యలపై వినతులు ఇవ్వొచ్చని ఈ సందర్భంగా ఎంపీ ఒక ప్రకటనలో తెలిపారు.

# మొక్కలు నాటడంలో ప్రతీసారి ఖమ్మం జిల్లానే టాప్ : ప్రియాంక వర్గీస్




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** రాష్ట్రంలో వర్షాలు మొదలవడంతో ప్లాంటేషన్ ఒక పండుగలా చేపడుతున్నట్లు రాష్ట్ర ఆటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి వన మహోత్సవంపై అధికారులతో అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు నాటడంలో ప్రతీసారి ఖమ్మం జిల్లానే టాప్ గా నిలుస్తుందన్నారు. జిల్లా లక్ష్యం 31.06 లక్షల మొక్కలు నాటడం త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గతంలో నాటిన మొక్కల సంరక్షణ చేయాలని, చనిపోయిన మొక్కల స్థానే క్రొత్త మొక్కలు నాటాలని అన్నారు. లక్ష్యం సాధన మాత్రమే కాక, పూర్తిలో నాణ్యత పాటించాలన్నారు. గతంలో ఏ ప్రాంతంలో ఏ మొక్క బాగుగా పెరిగింది, ఏ ప్రాంతంలో ఏ ఏ మొక్కలు నాటాలి, ఏ మొక్కలు మనుగడ పొందుతాయో చూడాలన్నారు. మంచి సమయంలోగా మొక్కలు నాటితే మనుగడకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, యువత, పిల్లలు, అన్ని వర్గాల వారిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. మొక్కల ప్రాధాన్యత పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా రోడ్ మ్యాప్ ను అనుసరించి, ప్లాంటింగ్ కాని ప్రాంతాల్లో ప్లాంటింగ్ చేయాలన్నారు. సింగరేణి స్థలాల్లో పచ్చదనం పెరిగేలా ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో మునగ, నిమ్మ, కరివేపాకు మొక్కలు ఖచ్చితంగా వుండేలా చూడాలన్నారు. డిమాండ్ మేరకు మొక్కలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రాధాన్యత కార్యక్రమంగా విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాకు 31.06 లక్షల మొక్కలు నాటే లక్ష్యం ఉన్నట్లు, ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అటవీ శాఖ ద్వారా 7.60 లక్షలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చే 10 లక్షలు, నీటిపారుదల శాఖచే 1.06 లక్షలు, వ్యవసాయ శాఖ చే 2.70 లక్షలు, ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ ద్వారా 1.80 లక్షలు, ఎక్సైజ్ శాఖచే 60 వేలు, మునిసిపాలిటీల ద్వారా 4.78 లక్షలు, విద్యా శాఖ చే 30 వేలు, పరిశ్రమల శాఖచే 30 వేలు, గనుల శాఖచే 60 వేలు, విద్యుత్, సింగరేణి ల ద్వారా 1.32 లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళిక చేసినట్లు ఆయన అన్నారు. స్థలాల ఎంపిక జాగ్రత్తగా చేయాలని, నాటడమే కాక వాటి నిర్వహణ, సంరక్షణ కు అనువుగా ఉండేట్లు చూడాలన్నారు. వచ్చే 3 సంవత్సరాలకు నిర్వహణ చర్యలపై ఇప్పుడే కార్యాచరణ చేయాలన్నారు. ప్రతి స్థలానికి ఒక బాధ్యతగల వ్యక్తిని కేటాయించి, అతని నుండి మొక్కల పరిస్థితిపై పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో అధికారులు మొక్కలు నీరు అందించడం, సంరక్షణపై పర్యవేక్షణ చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్ తీగల క్రింద మొక్కలు నాటడం లాంటిది చేయకూడదన్నారు. రవాణాకు ఖర్చు ఎక్కువ కాకుండా మొక్కలు నాటుటకు గుర్తించిన స్థలానికి దగ్గర్లోని నర్సరీలను మొక్కల పంపిణీకి ట్యాగ్ చేయాలన్నారు. మీడియన్స్, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు, లే అవుట్లు, కెనాల్స్, రైతు వేదికలు తదితర ప్రదేశాలపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చే బుధవారం కల్లా లక్ష్యం పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 2015 నుండి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి, గత సంవత్సరం వరకు 14.87 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో క్రొత్త మొక్కలు నాటాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కి ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. సైట్, లోకేషన్, నర్సరీల వారిగా కార్యక్రమం పూర్తికి టై అప్ చేసినట్లు తెలిపారు. విఐపి ప్లాంటేషన్ కి ప్లాన్ చేస్తే, అటవీ శాఖ అధికారులను పంపి, మొక్కలు నాటుటకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిపిఓ హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కార్యక్రమం కు హాజరై నివాళులు అర్పించిన: మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు

- కోటచారి కుటుంబ సభ్యులను పరామర్శించిన: వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు

**తల్లాడ జులై 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ : తల్లాడ మండలం రెడ్డి గూడెం గ్రామానికి చెందిన జూకుంట్ల. కోటచారి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈరోజు దశదిన కార్యక్రమ%శీ% కు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, బీజేపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు హాజరై, కోటా చారి గారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో తాటికొండ. సత్యనారాయణ చారి,తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశానికి దిక్సూచి శ్యాంప్రసాద్ ముఖర్జీ

- మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం

**చౌటుప్పల్. సీకే న్యూస్ ప్రతినిధి:**భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్, మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని శనివారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉన్న పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసారు. దవాఖాన ఆవరణలో చెట్లునాటారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం మాట్లాడుతూ.. ఒకే దేశం –ఒకే చట్టం –ఒకే ప్రజా అని నినదీస్తూ దేశ ప్రజలందరికీ ఏకతాటిపై తీసుకో రావడానికి ప్రయత్నించి భారతదేశానికి దిక్సూచి చూపించినటువంటి మహనీయుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఆయన ఈభారతదేశ ప్రజలకే కాక ప్రపంచానికి ఆదర్శనీయుడుగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి,డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వజ్రోత్సవముల డివిజన్ కన్వీనర్ ఆలే చిరంజీవి, పాలకుర్ల జంగయ్య, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం,ఉబ్బు బుచ్చయ్య,కట్ట కృష్ణ, బోయ సంజీవ,రాధారపు సత్తయ్య,బత్తుల జనార్ధన్, కడవేరు పాండు,వనం ధనుంజయ,లగ్గోని పాండు, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ,తేలుకుంట్ల శ్రీధర్, పులిగిల్ల శ్రీనివాస చారి,దిండుభాస్కర్,పబ్బు వంశీ,గుర్రం రవీందర్,అమృతం దశరథ,అంతటి నరేష్, జాల మల్లేశా,తూర్పునూరి లక్ష్మణ్ గౌడ్,బొలెమోని శ్రీశైలం,బడుగు ధనుంజయ,కొండూరు దుర్గయ్య,బత్తుల రాజశేఖర్,బొడిగ శివ, మహేష్,వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఆయుధచట్టం కింద నిందితుల అరెస్టు

**చౌటుప్పల్. సీకే న్యూస్ ప్రతినిధి:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద ఒక యాక్టివా వాహనంపై కత్తితో అనుమానాస్పద రీతిలో సంచరిస్తున్న ఇద్దరు నిందితులను ఆయుధ చట్టంకింద అరెస్టు చేసిన సంఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చౌటుప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

పటేల్ నగర్,మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన మక్కనోళ్ళ పవన్ కుమార్, అలాగే మల్కాజిగిరి,పెద్ద అదవిరాళ్ల గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా కు చెందిన బారిగాల శివకుమార్ లు అనుమానాస్పదంగా యాక్టివాహనంపై కత్తితో అనుమానాస్పద రీతిలో చౌటుప్పల్ పంతంగి టోల్గేట్ వద్ద సంచరిస్తుండగా ఆయుధ చట్టం కింద అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో పవన్ కుమార్‌ను సీసీఎస్ హైదరాబాద్ నగరం పోలీసులు అరెస్టు చేయగా, శివకుమార్‌ను 2018 సంవత్సరంలో మల్కాజిగిరి పోలీసులు డకాయితీ కేసులో అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి ఒక కత్తి,ఒక యాక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి

- అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలి
- బిఆర్ఎస్వి నాయకులు జెట్టిశివ,ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి




**సీకే న్యూస్ ప్రతినిధి:**ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని,తక్షణమే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని బీఆర్ఎస్వి నాయకులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై దాహనం చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో శుక్రవారం టిజిపిఎస్సి ముట్టడికి తరలివెళుతున్న బి ఆర్ ఎస్ వి నాయకులను అరెస్ట్ చేసినందుకు నిరసనగా చౌటుప్పల్ లో బి ఆర్ ఎస్ వి నాయకులు జెట్టి శివ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు జెట్టిశివ, దుబ్బాక ఆకాష్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ... అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి నిరుద్యోగులకు నోటిఫికేషన్ జాబ్ క్యాలెండరును విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

ఈ కార్ర్యమంలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీకాంత్,చౌటుప్పల్ పట్టణ యూత్ మున్న భాయ్, ఆకాశ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాశ్ రెడ్డి,దోర్నాల నరేష్,ఎండి ఫారన్ ,ఇమ్మిడి ఈశ్వర్ , విజయ్ కుమార్,అరిగె భువనేశ్వర్,బల్లెం సుఖేందర్,రాకెష్,అత్తు , గుండమల్లా ప్రభు , నిలిగొండ గోపి,జెట్టి నవీన్ , పంబాల విష్ణు,కొంకా శ్రీసాయి తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సహకార సంఘం దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్. సీకే న్యూస్ ప్రతినిధి:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 102 వ అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలను శనివారం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి పాల్గొని సహకార పతాకావిష్కరణ గావించారు. అనంతరం మండల పరిధిలోని ఎస్ లింగోటం గ్రామానికి చెందిన ఆకుల రవికుమార్ అనే రైతుకు కోళ్ల ఫారం కు మంజూరైన 12 లక్షల 50 వేల చెక్కును తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా కోళ్ల ఫారాలు, ట్రాక్టర్స్, హార్వెస్టర్, డైరీ ఫామ్ వంటి వాటికి దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నామన్నారు. కావలసిన రైతులు సంఘ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు. రైతులకు కావలసిన అన్ని రకాల రసాయనకఎరువులు చౌటుప్పల్, ఎస్ లింగోటం సొసైటీలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం, దుబ్బాక శశిధర్ రెడ్డి,దొడ్డి శ్రీశైలం, దొడీ బాలరాజు, గుండెబోయిన రూపమ్మ మల్లయ్య,సంఘం కార్యదర్శి వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.